వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 10, జులై, 2023 | 16 పేజీలు



## కేసిఆర్ నాయకత్వంలో విశ్వవ్యాప్తి అయిన తెలంగాణ ఖ్యాతి



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

16లో..

# ఈసారి సీట్ల మార్పిడి తప్పదా!



### మానుకోటకు సత్యవతి రాథోడ్,డోర్నకల్‌కు కవిత ?



ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్:
2018లో మాత్రం సిట్టింగ్ లందరికి సీట్లు ఇచ్చిన సియం కెసిఆర్ ఈ సారి మాత్రం అలా కాకుండా కొందరికి ఇవ్వకూడదనే నిర్ణయానికి వచ్చారని అందులో మానుకోట,డోర్నకల్ నియోజకవర్గాలు ఉన్నాయనే ప్రచారం గత నెల రోజులుగా జోరుగా సాగుతున్నది. అయితే మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే దరంసోత్ రెడ్యానాయక్‌లు మాత్రం ఈ సారికూడా అధినేత తమకే అవకాశం ఇస్తారనే పూర్తి విశ్వాసంతో ఉన్నారు.

2 లో..



2 లో..

# ఇండ్ల మధ్యలో బాంబుల మోత

### బాంబుల మోతలతో బిక్కుబిక్కు మంటున్న కాలనీవాసులు

### గుట్టలను మింగేస్తున్న భూబకాసురులు

మహబూబాబాద్, ప్రభాతవార్త:
మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని నడిబొడ్డున ఉన్న జగన్ కాలనీలో సర్వే నెంబర్ 551లో ఉన్న గుట్టను తొలగించుటకు భూబకాసురులు బాంబుల మోత మోగిస్తున్నారు. దీంతో స్థానికంగా ఉన్న కాలనీవాసులు ఎప్పుడు ఏం జరుగుతుందో అని బిక్కుబిక్కు మంటుజీవనం సాగిస్తున్నారు.బాంబుల మోతతో చుట్టుప్రక్కల ఉన్న ఇండ్లకు పగుళ్లు ఏర్పడుతున్నాయని, ఇండ్లపై రాళ్లుపడడడంతో బయటకు వెళ్లాలంటే ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# మత్తడి భూమి ఆక్రమణ... ఆందోళనలో రైతన్నలు



2 లో..

### అధికారులు సూచించిన సరిహద్దుల్లో కొరవడిన సమన్వయం

### శిఖం భూమిపై కన్నేసిన కబ్జాదారుడు...?

### ఆయకట్టు రైతుల పంట పొలాలకు పొంచి ఉన్న ప్రమాదం

ఐనవోలు,ప్రభాతవార్త
ప్రభుత్వ కుంట శిఖం భూమిపై కన్నేసిన ఓ కబ్జాదారుడు కాజేయడానికి ప్రయత్నిస్తున్న సందర్భంలో రెవెన్యూ సర్వేయర్లు సూచించిన సరిహద్దుల్లో కొరవడిన సమన్వయ లోపంతో ఆయకట్టు రైతులకు ప్రమాదం పొంచి ఉన్న సంఘటన హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వరంగల్ మహా నగరానికి కూతవేటు దూరంలో ఉన్న కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ పరిధిలోని కక్కిరాలపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 507లో గల కోమటికుంట శిఖం భూమిపై ఓ కబ్జాదారుడు కన్నేసి కాజేయడంతో ఆయకట్టు రైతులకు ప్రమాదం పొంచి ఉందని రైతులు ఆరోపించారు.

# అవినీతిలో కుభేరుడు కడియం శ్రీహరి..!

### ఆయన ఆస్తుల చిట్టా నాదగ్గర ఉంది..!!
### ఐదేళ్ల కాలంలో అధికారికంగా ఏ ఒక్కప్రోగ్రాంలో పాల్గొన్నాడు..?
### మరోసారి కడియంపై భగ్గుమన్న ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

16లో..



వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



# మత్తడి భూమి ఆక్రమణ...ఆందోళనలో రైతన్నలు



(మొదటి పేజీ తరువాయి..)

మండల,జిల్లా సర్వేయర్లు సూచించిన సరిహద్దుల్లో కొరవడిన సమన్వయ లోపంతో అంతర్యం ఏమిటని రైతులు ప్రశ్నించారు.504 సర్వేనెంబర్‌లో గల పిన్నింటి వెంకటేశ్వర్లు మండల సర్వేయర్ ఏర్పాటు చేసిన సరిహద్దులను దాటి కుంట మత్తడి వరకు ఆక్రమించారని రైతులు ఆరోపించారు.మత్తడి భూమి ఆక్రమణ విషయంపై స్దానిక తహశీల్దార్ రాజేష్,ఎస్సై గుగులోతు వెంకన్నలకు ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు.చెరువు శిఖం భూమి ఆక్రమణతో చెరువు తెగే ప్రమాదం లేకపోలేదని రైతులు వాపోయారు.దీంతో తమ పంట పొలాలు మునుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

### సమస్యను పరిష్కరించుటకు కృషి చేస్తా-తహశీల్దార్ రాజేష్

ఇట్టి విషయంపై తహశీల్దార్ రాజేష్‌ను వివరణ కోరగా చెరువును సందర్శించి పరిశీలించిన అనంతరం సరైన వివరణ ఇస్తామన్నారు.చట్ట ప్రకారమే సరిహద్దులు నిర ్ణయిస్తాం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు న్యాయం చేయుటకు కృషి చేస్తామన్నారు.



### శిఖం భూమి ఆక్రమణకు పాల్పడితే చర్యలు తప్పవు-ఇరిగేషన్ ఏఈ ప్రశాంత్

ఈ విషయంపై ఇరిగేషన్ ఏఈ ప్రశాంత్‌ను వివరణ కోరగా చెరువు శిఖం భూమి ఆక్రమణకు పాల్పడితే సదరు వ్యక్తులపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. చెరువును సందర్శించి పరిశీలించిన అనంతరం పై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి సరైన వివరణ ఇస్తామన్నారు.

### పంట పొలాలు నీట మునగకుండా కాపాడండి-రైతు గుండపు నర్సయ్య

కుంట కింద నాకు రెండు ఎకరాల వరకు భూమి ఉంది.ఆ సాగు నీరుతోనే ప్రతి ఏటా వరి పండిస్తాను.కొన్ని వందల ఏళ్ల కింద నిర్మించిన చెరువు మత్తడిని ఆక్రమించడంతో మత్తడి తెగి మా పొలాలు మునుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

### మత్తడి భూమి అక్రమణకు గురి కాకుండా చూడండి-నూనె కుమారస్వామి

సుమారు వంద ఏళ్ల నుండి కుంట ద్వారా సాగు నీరు వస్తుంది. నాకు ఐదు ఎకరాల వరకు భూమి ఉంది. కుంట భూమి ఆక్రమణ గురి కాకుండా రక్షించాలని ఆయన కోరారు.

### అధికారులు నిర్దేశించిన సరిహద్దుల్లోనే ఉంటా-పిన్నింటి వెంకటేశ్వర్లు

సర్వే నెంబర్ 504లో మార్నేని వంశస్తుల నుండి 15 ఎకరాల 3గుంటల భూమిని కొనుగోలు చేశాను.మండల సర్వేయర్ సూచించిన సరిహద్దులను పరిసర ప్రాంత రైతులు అభ్యంతరం తెలపడంతో జిల్లా సర్వేయర్‌కు దరఖాస్తు చేసుకున్న వారు ఇచ్చిన సర్వే రిపోర్ట్





ఆధారంగానే సరిహద్దులు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. అంతే గాని ఆయకట్టు రైతులకు అన్యాయం చేయాలనే ఉద్దేశం లేదు.అధికారులు నిర్దేశించిన సరిహద్దుల్లోనే ఉంటానని ఆయన పేర్కొన్నారు.

# ఇండ్ల మధ్యలో బాంబుల మోత



(మొదటి పేజీ తరువాయి..)

ఇది ఇలా ఉండగా స్థానిక ప్రజాప్రతినిధి ఒక పార్టీలో గెలిచి కేవలం ఈ గుట్ట కోసం అధికార పార్టీలోకి వెళ్లినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేవలం గుట్టవరకు వెళ్లడానికి రోడ్డు వేయడం వలన పక్కన ఉన్న ఇళ్లు కిందకు వెళ్లిపోయాయని అలాగే గుట్టను కూడా తొలగించొద్దని ప్రజలు ఎంత మొరపెట్టుకున్నా వారిని లెక్కచెయకుండా వారిపైనే అజమాయిషి చలాయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో గుట్టను తొలగిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. గత కొన్ని రోజుల నుండి నిత్యం బాంబులతో గుట్టను తొలగిస్తూ స్థానికులకు నిద్రలేకుండా చేస్తున్నారని, జెసిబితో తొలగించిన రాళ్లను పక్కనే గుంతలు త్రవ్వి అందులోనే పూడ్చివేస్తున్నారు. మిగిలిన రాళ్లను బయటకు తరలిస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. గుట్టపైన దేవత ఉండేదని ఆ ఆనవాళ్లు లేకుండా తొలగించడం జరిగిందని అంటున్నారు. గుట్ట త్రవ్వగా సుమారు 4ఎకరాల వరకు స్థలం ఉంటుందని అంచాన వేస్తున్నారు. అట్టి భూమిలో ప్లాట్లను చేసి విక్రయించడానికి ఇదంతా చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. అధికార పార్టీ నియోజకవర్గస్థాయి నాయకుని అండతోనే ఇదంతా చేస్తున్నారని, దీనిపై అధికారులు కూడా నోరుమెదపకపోవడంతో పలు అనుమానాలకు తావ్విస్తుందని వారు అంటున్నారు.

### తహశీల్దారు వివరణ:

అట్టి స్థలంపై పూర్తి విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఈసారి సీట్ల మార్పిడి తప్పదా!

(మొదటి పేజీ తరువాయి..)

విశ్వాసంతో ఉన్నారు. అదేవిదంగానే నిరంతరం జనంలోనే ఉంటున్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ రోజువారిగా నిరంతరం వివిద సమస్యలను తెలుసుకోవడం వాటి పరిష్కారం కోసం సంబందింత అధికారులతో మాట్లాడం చేస్తూనే ఉన్నారు. ఒక విదంగా ఈ ఇద్దరు నేతలు తాము చేసిన అబివృద్ధిని అధినేతను చూసి ఓట్లు వెయ్యాలని చెబుతున్నారు. ఒకవిదంగా ఎన్నికల ప్రచారంనుకూడా కొనసాగిస్తున్నట్లే లెక్క. కాని ఈ ఇద్దరు నేతలకు సంబందించి ప్రచారం మరోలా ఉంది. మానుకోట ఎమ్మెల్యేగా పోటిలోకి గిరిజన మంత్రి సత్యవతి రాథోడ్‌కు అవకాశం ఇస్తారనే ప్రచారం సాగుతుండగా మంత్రి అడుగులు కూడా అట్లనే కన్పిస్తున్నాయనే ప్రచారం ఉంది. ఇక డోర్నకల్ ఎమ్మెల్యే బరిలో రెడ్యాను తప్పించి కూతురు మాలోత్ కవితకు అవకాశం ఇవ్వాలనే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లుగా తెలుస్తుంది. తమ పదవులను కోల్పోతున్న ఈ ఇద్దరికి వేరేఅవకాశాలు అంటే రెడ్యాకు ఎమ్మెల్సీగా శంకర్‌నాయక్‌ను యంపిగా పంపాలనే నిర్ణయానికి వచ్చారనేది. డోర్నకల్ లో ఒక్కసారి తప్పా ఓటమి అంటే తెలియని రెడ్యానాయక్ ఈసీటును వదులుకుని బిడ్డకు అప్పగిస్తాడా లేదా అనేది కూడా అనుమానమే, ఇదే సమయంలో కొడుకుకూడా ఈ సీటును అశిస్తునాన్నడనే ప్రచారం ఉండనే ఉంది. ఇదే రెడ్యా అనేక సభలల్లో తన కొడుకుని దీవించాలని కోరిన విషయం విదితమే కాని మరల ఏమైందో గాని తానే బరిలో ఉంటానని రెడ్యా చెబుతున్నాడు. ఎందుకు ఈ ప్రచారం బైటకు ఎవ్వరి ద్వారా వచ్చిందో గాని మానుకోట డోర్నకల్ నియోజకవర్గాల అభ్యర్థులను మారుస్తున్నారనే ప్రచారం మాత్రం జనంలోకి పోయ్యింది. అదిష్టానం అ నిర్ణయానికి ఎందుకు వచ్చిందో అనే అబిప్రాయం కూడా క్యాడర్ అర్థంగాని పరిస్థితి. ఈ ఇద్దరికి ఈసారి అవకాశం లేదనే ప్రచారం రావడంతో ఈనేతలు హూటా హూటిన నేరుగా కెటిఆర్‌ను కెసిఆర్‌నే స్వయంగా కలిసి తమ సీటుకు సంబందించి గ్యారంటి పొందారనే ప్రచారం రెండు మూడు రోజులుగా వస్తుంది. రెడ్యానాయక్ శంకర్ నాయక్‌లు అదినేతలను వేరువేరు గానే కలిసినట్లు తెలుస్తుంది. కాని అదిష్టానం తాము ఇవ్వాలని నిర్ణయించిన వారికి మాత్రం గో హెడ్ అని చెప్పారని అందుకే కదనంరంగంలోకి దూకి క్యాడర్‌ను కలిసే పనిలో ఉన్నారనే ప్రచారం సాగుతుంది. ఇదే సమయంలో శంకర్ నాయక్‌కు వద్దని కొత్త అభ్యర్థికే ఇవ్వాలని బిఆర్ఎస్అసమ్మతి నేతలు నేరుగానే సమావేశాలు పెట్టి డిమాండ్ చేస్తున్న విషయం విదితమే.అయితే కెసిఆర్ నిర్ణయాలను అంచనా వెయ్యడం అదికార పార్టిలోని వారికే కాదు ప్రతిపక్షాలు కూడా పసిగట్టలేని విదంగా వ్యూహత్మకంగా ఉంటాయి. కెసిఆర్ నిర్ణయాలు ఏవిదంగా ఉంటాయే ఎవ్వరూ చెప్పలేరు. అందుకే మరల తిరిగి సిట్టింగ్‌లకే మరోసారి అవకాశం ఇచ్చినా అశ్చర్యపడాల్సింది ఏమి ఉండదు. కాని సత్యవతి రాథోడ్,మాలోత్ కవితలను బరిలో నిలబెడుతారనే ప్రచారం మాత్రం ఉంది నిప్పులేనిదే పొగరాదు గదా అనేది జనం మాట అదినేత సీట్లు ఎవ్వరికికెటాయిస్తాడో లేదో గాని జనంలో మాత్రం ఈ సారి మానుకోటలకు సత్యవతి, డోర్నకల్‌కు కవితలు పోటిలోఉంటారని మాత్రం కోడై కూస్తుంది.

# పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసిన కార్యదర్శి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గాదె ప్రసాదరెడ్డి పంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారని, వేలంపాటల ద్వారా వచ్చిన సొమ్ములో కొంతమేరకు నిధులను ఆయన దుర్వినియోగం చేసి అవినీతికి పాల్పడ్డాడని పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి ఆరోపించారు. సర్పంచ్ మౌకిక ఆదేశాల మేరకే పంచాయతీ నిధులు ఖర్చు పెట్టామని కార్యదర్శి ప్రసాదరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. కార్యదర్శి చేసిన అవినీతిపై డీపీవో ఆదేశాల మేరకు డీపీఎల్‌పీవో విచారణకు వచ్చారని, విచారణలో నిధులు దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణ అయ్యిందని దుర్వినియోగం చేసిన కార్యదర్శిపై చర్యలు తీసుకుంటామని, ఉన్నతాధికారులు తమకు తెలిపారని ఆమె అన్నారు. కార్యదర్శిపై వచ్చిన ఆరోపణల విషయమై పాత్రికేయులకు ఇచ్చిన ఆయన వివరణలో ఎటువంటి నిజం లేదని అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, పంచాయతీ నిధులను గ్రామపంచాయతీ ఖాతాలలో జమ చేసిన తరువాత తీర్మానం ప్రకారం పంచాయతీ నిధులు వాడాలని, అలా కాకుండా పంచాయతీ నిధులు ఖర్చు పెట్టడం చట్టరీత్యా నేరమని ఆమె అన్నారు.

# మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి



**డోర్నకల్, జూలై9, ప్రభాతవార్త**

డోర్నకల్‌లో మైనార్టీ గురుకుల పాఠశాలను తరలించాలని విశ్వప్రయత్నాలు చేస్తున్న ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న డిమాండ్ చేశారు. ఆదివారం నాయకులతో కలసి పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో వివిదాలు సృష్టించి స్కూల్‌ను తరలించాలని చూస్తున్నాడని ఆరోపించారు. దీనిపై చేపడుతున్న నిరసనకు డోర్నకల్ ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కోటిలింగం, కౌన్సిలర్‌లు సురేందర్‌జైన్, యశోదరజైన్, నాయకులు హరికృష్ణ, ఖాదర్‌బాబా, వేణు, లవన్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

స్మగ్లర్ల ఎత్తులకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు పోలీసులు అడ్డుకట్ట వేశారు. ఆదివారం భద్రాచలం ఫారెస్టు చెక్ పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా వస్తున్న మూడు కార్లను ఆపి వాహనదారులను ఆరా తీశారు. పొంతన లేని సమాధానం చెప్పడంతో వాహనాలు తనిఖీలు చేయగా కార్లలో నిషేధిత గంజాయి ఉండటాన్ని గమనించారు. వెంటనే కార్ల, కారులోని వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. గంజాయి తరలిస్తున్న వారిని విచారించగా ఒడిస్సా రాష్ట్రం మల్కనగిరి నుండి హైద్రాబాద్‌కు మూడు కార్లలో గంజాయిని తరలిస్తున్నారని, పట్టుబడిన గంజాయి 55 కేజీల ఉందని, దీని విలువ రూ.5లక్షలు ఉంటుందని వివరించారు. గంజాయితో పాటు మూడు కార్లను సీజ్ చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి మరొకరికి తీవ్ర గాయాలు

**నల్లబెల్లి, జులై 9, ప్రభాతవార్త**

జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఓ మహిళా మృతిచెందడంతో పాటు మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన నల్లబెల్లి మండలంలోని బజ్జుతండా జాతీయ రహదారిపై ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసుల కథనం ప్రకారం మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన బొమ్మకంటి భారతి(48) ఆమె కుమారుడు రాకేష్ ద్విచక్ర వాహనంపై నల్లబెల్లి నుండి నర్సంపేట పట్టణానికి వెళుతుండగా బజ్జుతండా సమీపంలోని ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపు తప్పి జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న తుమ్మ చెట్టుకు డీకొట్టడంతో రాకేష్‌కు తలపై గాయం





కావడంతో పాటు మోకాలుపై తీవ్ర గాయమైంది. వాహనం వెనుకాల కుర్చున్న తల్లి భారతికి తలపై తీవ్రగాయమై రక్తస్రావం కావడంతో స్థానికులు నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. ఇటీవలే తన భర్త గుండె పోటుతో మృతిచెందిన విషయం మరువక ముందే ఈ సంఘటన జరగడంతో లెంకాలపల్లి గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతురాలి కూతురు బొమ్మకంటి స్నేహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ఎన్.నగేష్ పేర్కొన్నారు.

## దళితులపై దాడిచేయడం సరికాదు



**దుగ్గొండి, జులై 9, ప్రభాతవార్త**

దళితులపై దాడి చేయడం సరికాదని ఎంఎస్‌పి పార్టీ జాతీయ నాయకులు దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్ అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధి మామునూరి సుమన్‌కు రక్షణ కల్పించాలన్నారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. దళితులకు రక్షణ కల్పించాలన్నారు. నిరుపేద దళితులు వేసుకున్న గుడిసెలను తొలగించడం సరికాదన్నారు. దళితులపై దాడిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొలగాని రవి, మచ్చ దేవేందర్, జన్ను మధుకర్, రాజశేఖర్, పూర్ణయ్య, మహేందర్, కన్నం రవి, సాంబయ్య, తాళ్లపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తేనెటీగల దాడితో వ్యక్తి మృతి

**ఖానాపురం, జులై 9, ప్రభాతవార్త**



తేనెటీగల దాడిలో గాయపడి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ పిట్టల తిరుపతి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన పెండ్లి బిచ్చం(63) ఈ నెల 5వ తేదిన నాగలికర్ర కోసం డీ ఫ్లోరైడ్ కట్ట వెంబడి ఉన్న తుమ్మ చెట్టును కోస్తుంటే ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేయడంతో మృతుడు వ్యక్తి స్పృహ తప్పి పడిపోవడంతో చికిత్స నిమిత్తం ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందినట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమారైలు ఒక కుమారుడు ఉన్నట్లు పేర్కొన్నారు. మృతుని కుమారుడు పెండ్లి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి




**దుగ్గొండి, జులై 9, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని భవన నిర్మాణ కార్మికుల మండల కన్వీనర్ బోల్ల కొమురయ్య అన్నారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఆదివారం నాటికి నిరవదిక సమ్మె నాల్గవ రోజుకు చేరుకుంది. సిఐటియు ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి చాలి చాలని వేతనాలతో వెట్టిచాకిరి చేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలన్నారు. ఈ సంఘీభావంలో అక్కపెల్లి సుధాకర్, జెఎసి మండల అధ్యక్షులు గాదెం రాజాలు, సిఐటియు మండల అధ్యక్షులు ముస్కు రాజు, కార్యదర్శి పొన్నం రమేష్, కృష్ణమూర్తి, పుట్టపాక రాజేందర్, బిక్షపతి, సాంబయ్య, బాబురావు, చాపర్తి నర్సయ్య, రమేష్, సంకెల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విహారం కావద్దు విషాదం

**ఎస్సై రేఖ అశోక్**




**వాజేడు,జూలై09,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని జలపాతాలను,అడవి అందాలను వీక్షించేందుకు సుదీర్ఘ ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులు తగిన జగ్రత్తలు పాటించాలని విహారాన్ని విషాదంగా మార్చుకోవద్దని ఎస్సై రేఖ అశోక్ అన్నారు.తొలకరి పలకరించడంతో ఇక్కడి జలపాతాలు,అటవీ అందాలు చూసేందుకు మూడు రాష్ట్రాల నుండి ఇక్కడికి పర్యాటకులు వస్తుంటారు అని లోతట్టు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రమాదసూచికలు,అనుమతి లేని ప్రదేశాల వద్దకు పర్యాటకులు వెళ్ళద్దు అన్నారు ఇటువంటి ప్రదేశాల్లో ప్రమాదం జరిగితే ప్రాణాలతో బయటపడ్డ సందర్భాలు లేవు అని తగిన జగ్రత్తలతోనే మేలు అని అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపిన,నిషేదిత ప్రాంతాల్లో మద్యం సేవించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే పెద్దికి సన్మానం

**దుగ్గొండి, జులై 9, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని మల్లంపల్లి గ్రామస్తులు బోకేలతో శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. నిరుపేద విద్యార్థుల కోసం నర్సంపేటకు మెడికల్ కళాశాల మంజూరి చేసినందుకు నిరుపేదల కోసం నిరంతరం పాటుపడుతూరన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మెడికల్ కాలేజి మంజూరి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాదారపు ప్రభాకర్, తలాని గణేష్, కుక్కమడి ప్రభాకర్, కుమారస్వామి, అశోక్, రమేష్, ప్రవీణ్, శ్రీను, సతీష్, నరేష్, దేవరాజు, త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## ముదిరాజ్ సంఘం ఎన్నికల తేది ఖరారు



**నల్లబెల్లి, జులై 9, ప్రభాతవార్త**

ముదిరాజ్ మహాసభ గ్రామ అధ్యక్ష కార్యదర్శుల ఏర్పాటు ఎన్నికల తేదిలు ఖరారు చేసినట్లు ఆ సంఘం మహాసభ అధ్యక్షులు పొన్నం మొగిళి మహిళా అధ్యక్షురాలు గోనెల పద్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆదివారం మండల అధ్యక్షుడు దామ సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మొగిళి మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల 15 వరకు అన్ని గ్రామాలలో కమిటీల నిర్ణయం చేయడం జరుగుతుందని తీర్మాణం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అనుబంధ సంఘ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జినుకల కొమ్మాలు, నాయకులు గోనెల నరహరి, స్వామినాథ్, రాంబాబు, రవి, శ్రీను, రాజు, ఎల్లస్వామి, ప్రవీణ్, కుమార్, గుండాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందిపై బెదిరింపులు ఆపాలి

**నెక్కొండ, జులై 9, ప్రభాతవార్త**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో నాలుగవ రోజు నిరవధిక సమ్మె కొనసాగింది సమ్మెలో వాగంటి వెంకటయ్య. రాష్ట్ర జేఏసీ కన్వీనర్ హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు రెండు రోజులు సమ్మె చేయంగనే ప్రభుత్వం మాపై తీవ్ర ఒత్తిడి చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ పోటీ కార్మికులను పెట్టాలని ఉత్తర్వులు జారీ చేయడం సిబ్బందిని ఇబ్బంది పెట్టడం ఇది చాలా దారుణమని వెంటనే ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులు పారిశుద్ధ్య పనులలో భాగంగా మలమూత్రాలను సైతం లెక్క చేయకుండా గ్రామాలలో అనేక పనులలో గ్రామలను సశ్యామంగా ఉంచిన గ్రామపంచాయతీ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం తీవ్ర ఒత్తిడి చేస్తూ సిబ్బంది సమ్మె విరమించాలని ఉద్యోగులు పనులలో చేరాలని రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడడం తక్షణమే వెక్కి తీసుకోవాలని, లేనట్లయితే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య నరేష్, ఈదునూరి సాయిలు, బందారి రాధకృష్ణ, ఎస్‌కే పాషాకిరణ్కుమార్, కిషోర్ మట్ట కృష్ణమదర్, హైమా శ్రీను, బర్ల రాజు, మోహన్ సింగమైమా, ఉపేంద్ర, సబితా, చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో పాఖాల తూము మరమ్మత్తులు

**ఖానాపురం, జులై 9, ప్రభాతవార్త**



పర్యటక రంగంగా పేరుగాంచిన పాఖాల సరస్సు వద్దకు పర్యటకులకు తూము వద్ద శిథిలావస్థలో ఉన్న మెట్ల వలన ఇబ్బందులు పడుతున్నారు. పాఖాల సరస్సు తూము వద్ద గత కొన్ని సంవత్సరాలుగా పట్టించుకునే నాథుడు లేక మెట్లపై కాలు వేయాలంటే జారి ఎక్కడ సరస్సులో పడుతామని భయం భయంగా పర్యటకులు ఉండేవారు వస్తున్న ఖరీఫ్ ఖాలంలో సరస్సు వద్దకు పర్యటకులు అధికంగా వస్తారని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండటం కోసం ప్రమాదాలు జరగకుండా ఉండాలని ఖానాపురం పోలీసుల ఆధ్వర్యంలో మెట్లకు మరమ్మత్తులు చేయించారు. టవర్ తూములకు కూడా కలర్ల వేయించి సుందరంగా తీర్చిదిద్దారు. ఈ మరమ్మత్తులకు నర్సంపేట మిల్లర్ల అసోసియేషన్ వారు ఆర్థిక తోడ్పాటు అందించినట్లు పోలీసులు తెలిపారు. పర్యటకులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండటం కోసం ముందు జాగ్రత్తగా పోలీసులు మెట్లు నిర్మించడంపై పర్యటకులు పోలీసులను అభినందించారు.

# కాటారం వార్త

# ప్రధాని మోడి సభ గ్రాండ్ సక్సెస్

**-సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**

**- హన్మకొండ బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ**



**ప్రభాతవార్త- హన్మకొండ:**
మోది సభ గ్రాండ్ సక్సెస్ అయిందని ఇందుకు సహకరించిన ప్రజాప్రతినిధులు, నాయకులు, బిజెపి పార్టీ అభిమానులు, ప్రజలు ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ అన్నారు. ఆదివారం సభను ఉద్దేశించి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఇంచార్జి డా.వి.మురళీధర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని దర్మరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు దేశిని సదానందంగౌడ్, ఆర్‌పి.జయంత్‌లాల్, కొండి జితేందర్‌రెడ్డి, కార్పొరేటర్ గుజ్జుల వసంత, మహేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పాషికంటి రాజేంద్రప్రసాద్, పోనుగోటి వెంకట్‌రావు తదితరులు పాల్గొనగా రావు పద్మ మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ది లేకున్నా, ఇంకా 10 ఎకురాలు భూమి ఇవ్వాల్సి ఉన్నా రైల్వే వ్యాగన్ పరిశ్రమ ఇచ్చాము. కోచ్ ఫ్యాక్టరీకి వ్యాగన్, ఫ్యాక్టరీకి హరీష్‌రావుకు తేడా తెలుసా.. కొన్ని మీడియా చానల్స్, యూట్యూబ్ చానల్స్ పని కట్టుకొని బిజెపిపై దుష్ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్‌ను లేపడమే వారి పని, ప్రధానిపై ప్రతిపక్షాల విమర్శలు వారి విజ్ఞతకే వదిలేస్తున్నా అన్నారు. ధర్మారావు మాట్లాడుతూ డబ్బులతో ఎన్నికల్లో గెలవడమే బిఆర్‌ఎస్ ఎజెండా ప్రధానిపై విమర్శలు చేసే స్థాయి వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్‌కు లేదు. బిఆర్‌ఎస్ నాయకులు అజ్ఞానులు, కల్లుండి అభివృద్ధిని చూడలేని వారు. బుగ్గకార్లు వేసుకొని తిరుగుతారు కానీ రోడ్లు వేసే ఆలోచన కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నాయకులకు రాలేదు. హైదరాబాద్ సిద్దిపేట గజ్వేల్‌కే బిఆర్‌ఎస్ అభివృద్ధి పరిమితం, వరంగల్‌ను ఎందుకు పట్టించుకోలేదన్నారు. వరంగల్‌కు రెండో రాజదాని అయ్యే అన్ని అర్హతలు ఉన్నాయని, కొన్ని మీడియా సంస్థలు పని కట్టుకొని ప్రధాని పర్యటనను చిన్నదిగా చేసి చూపిస్తున్నారు. రేటింగ్స్ కోసం నెగిటివ్ ఆర్టికల్స్ పెయిడ్ ఆర్టికల్స్ ఇస్తున్నారన్నారు.



## ఇంచార్జ్ సర్పంచ్ నాయినికి అంగడీబజార్ వాసుల ఘన సన్మానం

**కాటారం, జూలై 9, ప్రభాతవార్త**
కాటారం మండలకేంద్రమైన కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో కాటారం సర్పంచ్‌గా నియమితులైన సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని రెండవ వార్డు సభ్యులు అంగడిబజార్ వాస్తవ్యులు శాలువాలతో, స్వీట్లు పంపిణీ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్‌గా గెలుపొందిన నాయిని శ్రీనివాస్‌ను సభ్యులు, ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. సర్పంచ్ పదవితో పాటు మరెన్నో పదవులు ఆలంకించి ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో అంగడి బజార్ వాస్తవ్యులు తక్కళ్లపల్లి ఛలపతిరావు, పెండ్యా శ్రీరాములు, గైని రమేష్, బట్టి ధార్‌సింగ్, రతన్ సింగ్, విశ్రాంత ఉపాధ్యాయులు కె.శంకర్, చీర్ల రమేష్, చీర్ల రవీందర్, బొంతల రవీందర్, తాళ్లపెల్లి స్వామి, రవిశంకర్, పోలు రాజమౌళి, దోమల సత్యనారాయణ, రాజశేఖర్, రాజబాపు, రమేష్, గౌస్, ఏలగం రాజనారాయణ, సత్యనారాయణ, గాదె వనసూర్య, గైని వెంకటమ్మ, పోలు భాగ్యలక్ష్మీ, దోమల భారతి, బట్టి రాజేశ్వరి, గాదె విజయ, గాదె మంజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సివిల్ సర్వీస్ కోచింగ్ అర్హత పరీక్ష

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 9 ప్రభాతవార్త :**



తెలంగాణ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 2023-24విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉచితంగా సివిల్ సర్వీస్ కోచింగ్‌కోసం ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అర్హత పరీక్షను నిర్వహించినట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, తెలంగాణ స్టడీ సర్కిల్ గౌరవ సంచాలకులు ఆచార్య ఎర్రగట్టు స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు 723మంది దరఖాస్తు చేసుకోగా 405(56శాతం)మంది విద్యార్థులు పరీక్ష హాజరయ్యారని వారు తెలిపారు. పది నెలల ఉచిత కోచింగ్ కోసం ఎస్సీ, 10, ఎస్టీ 15బీసీలకు చెందిన 75మంది అభ్యర్థులు మొత్తం తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపిక చేయబడతారని వారు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10.30గంటల నుంచి 1.30గంటల వరకు నిర్వహించబడింది. పరీక్షను స్టడీ సర్కిల్ అధికారులు బి.నిర్మల, కె.కృష్ణ, డా.నెహాద పర్వీన్, శ్వేత పరిశీలించారు.

# రామనామంతో మారుమోగిన భద్రాద్రి

**-నేత్రానంద పర్వంగా రామయ్య కళ్యాణం**

**-అధిక సంఖ్యలో వీక్షించిన భక్తజనం**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జామునే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులను శుభ్రపరిచారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

**-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకు నేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్‌లలో ఉన్న భక్తులకు దేవస్థాన సిబ్బంది మంచినీటి సౌకర్యం కలిస్తూ ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా చేశారు.

ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్.రమాదేవీ పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.



## కేయూ వీసీకి శుభాకాంక్షలు తెలిపిన ఎంఐఎఫ్ ఉద్యోగులు

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 9 ప్రభాతవార్త :**
కేయూకు న్యాక్ ఎప్లస్ నరగేడ్ వచ్చిన సందర్భంగా మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం (ఎంఐఎఫ్) ఆచార్యులు తాళ్లపల్లి మనోహర్, వల్లూరి రామచంద్రం, గాదె సమ్మయ్య, రాజ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం, శాలువా అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఓ.రవిందర్, డా.బిక్షపతి, డా.గజ్జల మల్లేశ్, డా.మంద వీరస్వామి, డా.మోహన్, డా.పాలమాకుల కొమురయ్య, డా.సత్యజుల, డా.వంగాల సుధాకర్, డా.ప్రసాద్, డా.వద్దేపల్లి మధు, మందభాస్కర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు 15 బలాలు, మేనా బహూకరణ

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి హైద్రాబాద్ వాస్తవ్యులు ఉపాధ్యాయుల వేణుగోపాల్, అనురాధ దంపతులు స్వామి వారికి ఉదయం బాలబోగానికి ఉపయోగించే మేన, సోమవారం నిత్యకళ్యాణంలో పాల్గొనే భక్తులు కూర్చోవడానికి 15 బల్లాలు బహూకరించారు. వీటి విలువ రూ.1,50,000లు అని తెలియజేశారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసి ఈ బల్లాలను, మేన అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థానంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

# ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి

## -డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



ప్రభాతవార్త- హన్మకొండ:
ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు తక్షణమే రాజీనామా చేయాలని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. కాజీపేట రైల్వే స్టేషన్ ఎదుట ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2009లో అప్పటి యూపీఏ ప్రభుత్వంలో రైల్వేశాఖ మంత్రి మమతాబెనర్జీ తెలంగాణకు రైల్వే వ్యాగన్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను కాజీపేటలో ఏర్పాటు చేయాలని రైల్వేశాఖకు ప్రతిపాదనలు పంపారు. అప్పటి ఉమ్మడి రాష్ట్రమైన ఏపీ హైకోర్టులో దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతమవుతున్నాయనే కేసులు ఉండడంతో రైల్వేశాఖకు భూములు అప్పగించడంలో ఆలస్యం కావడం తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేపథ్యంలో భూములు ఇవ్వలేకపోయిందన్నారు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కాజీపేటకు రైల్వే వ్యాగన్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను ఇచ్చింది. కాబట్టే ఇక్కడి జేఏసీ పోరాటాల వల్ల ఇప్పుడు బిజెపి ప్రభుత్వం ఇక్కడ నెలకొల్పడానికి ముందుకు వచ్చింది. ఇది సత్యమన్నారు. ఈ ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ సీఎం కేసీఆర్‌ను నిలదీయాలని కోరుతున్నాం. ఇప్పటికైనా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు అర్థం చేసుకోవాలి బిఆర్ఎస్, బిజెపి ఒక్కటేనని ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్, కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ, రజాలి, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్, బోయినకుమార్ యాదవ్‌పై భాస్కర్ యాదగిరి రవీందర్‌రెడ్డి, రాజిరెడ్డి, కంటెస్ట్ కార్పొరేటర్ ఫర్వీన కట్ల భరద్వాజ్ సందేల విజయ్‌కుమార్, బైరి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.






## 58వ డివిజన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చీఫ్‌విప్

ప్రభాతవార్త- హన్మకొండ:
కేయూ ఎంప్లాయిస్ కాలనీలో కాలని దర్శన్‌లో భాగంగా 10లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులను తెలంగాణ ప్రభుత్వ చీఫ్‌విప్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద, మధ్యతరగతి ధనిక కుటుంబాలు ఉంటాయని అందర్నీ పరిగణలోకి తీసుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని ఇప్పటి వరకు రూ.8 కోట్లతో సీసీ డ్రైన్, ఇతర అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తానని మళ్లీ అవకాశం ఇస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 58వ డివిజన్ కార్పొరేటర్ ఇమ్మడి లోహిత్‌రాజ్, డివిజన్ అధ్యక్షులు నరసింహరావు, కాలనీ అధ్యక్షులు ప్రొఫెసర్ సాయిలు, ప్రధాన కార్యదర్శి కొండల్‌రెడ్డితో పాటు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న బిజెపి అధ్యక్షురాలు

ప్రభాతవార్త- హన్మకొండ:



ప్రధాని నరేంద్రమోడీ పర్యటన దిగ్విజయంగా జరిగిన సందర్భంగా ఆదివారం ఓరుగల్లు ప్రజల ఇలవేల్పు భద్రకాళి అమ్మవారి ఆలయంలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు రావు పద్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ కమిటీ ఎన్నిక

రాయపర్తి, జులై 9, ప్రభాతవార్త



తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నగారి ఆదేశాల మేరకు జరిగిన ఆయా ఆదేశాల మేరకు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ల్యాబర్తి, కొత్తపల్లి, నల్లబెల్లి, ఉప్పరపల్లి, చెన్నూరాం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నడుకుడు వెంకటయ్య తెలిపారు. ల్యాబర్తి ఎస్సీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిదుముల్ల వెంకన్న, గ్రామ ఉపాధ్యక్షుడు సంకినేని కొమురుమల్లు, కొత్తపెల్లి గ్రామ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిషిపాక రాములు, నల్లబెల్లి గ్రామ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిర్రు బాబు ఉప్పరపల్లి గ్రామ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిన్నపెల్లి ఎల్లయ్య చెన్నూరాం గ్రామ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బర్ల బాబు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు చేరుపెల్లి బాబు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిదుముల్ల భాస్కర్, వర్ధన్నపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర ఆహార పదార్థాల ధరలను తగ్గించాలి

ప్రభాతవార్త- హన్మకొండ:
పెరుగుతున్న నిత్యవసర ఆహార పదార్థాల ధరలను వెంటనే తగ్గించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బంక సరళ డిమాండ్ చేశారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆదేశాల మేరకు పెరుగుతున్న కూరగాయలు, నిత్యవసర ఆహార పదార్థాలకు నిరసనగా ఆధ్వర్యంలో గోకుల్‌నగర్ తిరుమల వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య హాజరై నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. టమాటా, పచ్చిమిర్చి ధరలు సెంచరీకి దాటాయి. దీంతో అంత ధర పెట్టి సామాన్యులు కొనలేని పరిస్థితి ఏర్పడింది. సామాన్యుల జేబులను చిల్లుఉ పడుతున్నాయి. మరికొంత మంది అయితే టామట తీసుకోవడమే మానేస్తారు. ఇప్పుడు దరలు పెరగడంతో చాలా మంది కూరల్లో వాడటం మానాసే పరిస్థితి వచ్చింది. గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు మోసం చేసింది లేదు. మాయమాటలు చెప్పి ఓటు దండుకోవడం ప్రజలను మర్చిపోవడం, కూరగాయలను నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న ఇప్పటి వరకు కూడా మంత్రులు ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు. ప్రజలను గాలికి వదిలేశారన్నారు. నిత్యవసర ఆహార పదార్థాల పెరుగుతున్న ద్రవ్యోల్బణం నుండి ప్రజలకు ఉపశమనం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, జిల్లా ఏఐయూడబ్ల్యూఈసీ అధ్యక్షురాలు గుంటి స్వప్న, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు నాగపురి లలిత, జిల్లా ఓబీసీ డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రం స్థానిక డివిజన్ అధ్యక్షుడు బంక సతీష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.






## విభజన హామీలపై స్పందించని మోడీ

### -తెలంగాణపై బిజెపిది సవతితల్లి ప్రేమ

ప్రభాతవార్త- హన్మకొండ:
రాష్ట్ర విభజన హామీలపై ప్రధానమంత్రి నరేంద్రమోడి తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేశారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం హన్మకొండ బాలసముద్రంలో సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలో పేర్కొన్న కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ, బయ్యారం, ఉక్కు ఫ్యాక్టరీ ములుగులో గిరిజన విశ్వవిద్యాలయంపై హన్మకొండ సభలో మోడి స్పందించకపోవడం ప్రజలను మోసగించడమేనని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ కోసం నాలుగు దశాబ్దాలుగా పోరాటాలు జరుగుతుంటే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ అంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా నాయకులు ఊట్కూరి రాములు, నకీర్త ఓదేలు మాలోతు శంకర్, రాజుగౌడ్ పాల్గొన్నారు.

## కోట్లు విలువ చేసే రైతుల భూములు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణమా?

### - పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, జులై 9, ప్రభాతవార్త



కోట్లాది రూపాయల విలువచేసే రైతుల భూముల్లో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మించడమా అని పరకాల శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం చేపట్టే భూములు రైతులకు చెందినవని ఎకరానికి రూ.కోటి నుంచి రూ.మూడు కోట్ల ధర పలుకుతుందని తెలిపారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు తామే నిధులు కేటాయించామని బిజెపి నేతలు చెప్పడం విడ్డూరం అన్నారు. టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం జరగకుండా బిజెపి నాయకులు అడ్డుకున్న విషయాన్ని విస్మరించాలని తెలిపారు. ఆ పార్కు నిర్మాణంలో భూములను కోల్పోయిన రైతులకు మార్కెట్ రేటు కన్నా ఎక్కువ మొత్తంలో చెల్లించామని అన్నారు.

## కేయూ డిగ్రీ రెండు, నాలుగు, ఆరవ సెమిస్టర్ పరీక్షల రీషెడ్యూల్

ఎడ్యుకేషన్ కేయూ, జులై 9 ప్రభాతవార్త :
కేయూలో జరుగుతున్న డిగ్రీ రెండవ, నాల్గవ, సెమిస్టర్ పరీక్షలు సిపిజెడ్ పరీక్షల దృష్ట్యా వాయిదా వేయడం జరిగింది. వాయిదా వేసిన ఈ పరీక్షలను రీషెడ్యూల్ చేస్తూ జులై 11వ తేదీనుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. మిగతా వివరాలను కేయూ వెబ్‌సైట్‌లో చూడగలరని అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు.

# తిన్నచోట విశ్వాసం పెంచుకున్న వ్యక్తిని నేను మీ ఆశీర్వాదంతో ఇంత ఎత్తుకు ఎదిగాను : ఎమ్మెల్యే

**నల్లబెల్లి, జులై 9, ప్రభాతవార్త**

గత శాసన సభ్యులు ఈ నియోజకవర్గంలోని కాంట్రాక్టు పేరుతో రంగాయ చెరువు ప్రాజెక్టు పనులను చేజిక్కించుకొని ఇక్కడి ఐదు గ్రామాల రైతుల భూములను ముంపునకు గురి చేసి ఇబ్బందులకు గురి చేశారని అలాంటి వ్యక్తిని నేను కాదని తిన్నచోటే విశ్వాసంగా ఉంటానని దీనికి నిదర్శనం నేను చేసిన అభివృద్ధి పనులే అని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఆసరవెల్లి గ్రామంలో ఆసరవెల్లి, గొల్లపల్లి, లక్ష్మీతండా, ఈర్యతండా, రామారావుతండా, మేడపల్లి గ్రామాలకు సంబంధించిన గిరిజన రైతులకు పోడు భూముల హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం స్థానిక సర్పంచ్ సునావత్ రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది హక్కు పత్రాలను గిరిజనులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదంతో ఇంత ఎత్తుకు ఎదిగి మీకు సేవ చేసే భాగ్యం కలిగిందని గతంలో శాసన సభ్యులుగా చేసిన నాయకుల కంటే అతి తక్కువ సమయంలో అభివృద్ధిని చేసి చూపించానని ఈ అభివృద్ధి అంతా మీ ఆశీర్వాదం మీ ప్రోత్సాహ బలమే అని ఆయన పేర్కొన్నారు. గతంలో ఆసరవెల్లి గ్రామంలో దాదాపు చాలా ఏండ్ల నుండి నివాసం ఉంటున్న గిరిజనులకు, గిరిజనేతరులకు గ్రామం ఉందన్న విషయం ఇంటి నెంబర్లు సైతం గ్రామ పంచాయతిలో లేకపోవడం బాధాకరమన్నారు. ఆ సమయంలో కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి వారికి ప్రభుత్వ ఫలాలు అందేవిధంగా ఇంటిపై ఇంటి నెంబర్లుగా గుర్తించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఓ



పక్క అటవీప్రాంతంలో ఉన్న ఈ గ్రామంలో విద్యుత్ ఏర్పాటు చేయాలన్నా రోడ్డు వేయాలన్నా తదితర అభివృద్ధి పనులు చేయాలన్నా అటవీ ప్రాంతం అని ఆటంకం కలిగేదని ఇలాంటి సమస్యలు ఉన్నప్పటికి గత రెండు మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన నాయకులు ఈ సమస్యను వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కరించలేకపోవడం బాధాకరమన్నారు. అనతి కాలంలో ఈ విషయాన్ని బయటికి తీసుకొచ్చి సమస్యను పరిష్కరించి అభివృద్ధి బాటలు వేసింది నిజం కాదా అని ఆయన గుర్తు చేశారు. పోడు భూములకు పట్టాలు ఇస్తానని ముఖ్యమంత్రి కేసిఆర్ చెప్పినప్పటికి కొంత మంది నాయకులు ఇదంతా బూటకం అవాక్కులు చెవాక్కులు అని హేలన చేశారని ఇప్పుడు వారెక్కడ ఈ పట్టాలు ఇచ్చిన నిజాన్ని జీర్ణించుకోగలుగుతారా అని ఆయన సూటి ప్రశ్న వేశారు. తెలంగాణ ఉద్యమ కాలంలో తాను జడ్పీటిసిగా పోటీ చేసిన తరుణంలో వేరే చోటునుంచి నాయకులను తీసుకొచ్చి తనపై పోటీకి దింపారని అయినా మీ అందరి ఆశీర్వాద భలంతో తాను గెలిచి ఈ స్థాయిలో ఉన్నానని ఆయన పేర్కొన్నారు. కొద్దికాలంలో ఇంత అభివృద్ధి సాధ్యమైందంటే మరోమారు తనను ఆశీర్వదిస్తే ఇంతకు రెట్టింపు పనులు చేస్తానని ఆయన గ్రామస్తులకు హామి ఇచ్చారు. ముందుగా గ్రామానికి చేరుకున్న పెద్దికి గ్రామస్తులు మహిళలు మంగళహారతులు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, ఎంపిడివో విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, సర్పంచ్‌లు దాసి పూలమ్మ రాజ్‌కుమార్, లావుడ్య తిరుపతి, చింతపట్ల సురేష్, ఆర్వో ఎఫ్ఆర్ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు టిఆర్ఎస్ పార్టీ మండల, స్థానిక నాయకులు హక్కు పత్ర లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్దికి ఘన సన్మానం....

నర్సంపేట పట్టణానికి వైద్య కళాశాలను మంజూరి చేసి వైద్య, విద్య హబ్‌గా తీర్చిదిద్దుతున్న క్రమంలో స్థానిక నాయకులు, స్థానికులు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గజమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి మాట్లాడుతూ రాష్ట్రంలో మంత్రులు చేయలేని పనులను ఎమ్మెల్యేగా ఉండి అనతి కాలంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి చేపట్టాడని ఇందుకు నిదర్శనం గ్రామాలలోని అంతర్గత రోడ్లు ప్రధాన రహదారుల నిర్మాణంతో పాటు ఇటీవల నర్సంపేట పట్టణంలో జిల్లా ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం అదేవిధంగా వైద్య కళాశాలను మంజూరి చేయించడమన్నారు. అనంతరం గ్రామస్తులు, నాయకులు, కరతాల ధ్వనులతో పెద్దికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఊడ్గులప్రవీణ్‌గౌడ్, ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, పార్టీ క్లస్టర్ ఇంచార్జీలు వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా బీటీ, సీసీ రోడ్లను పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**నర్సంపేట, జులై 9, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గంలోని బీటీ, సీసీ రోడ్లు నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో నూతనంగా నిర్మించబడుతున్న బీటీ రెన్యూవల్ రోడ్లను నిర్ణీత గడువు సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కాంట్రాక్టు ఏజెన్సీలను ఎమ్మెల్యే ఆదేశించారు. రోడ్డు నిర్మాణ పనులలో జాప్యం జరిగిన నాణ్యత పనులు పాటించకపోయిన కాంట్రాక్టర్లపై, అధికారులపై తగు చర్యలు ఉంటాయని, ప్రస్తుత వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో బురదమయంగా మారి ప్రజలను అసౌకర్యంగా ఉన్న రోడ్లను గుర్తించి వెంటనే సీసీ రోడ్లను నిర్మించాలని అధికారులను సూచించారు. నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు, శిథిలావస్థలో ఉన్న పాత గ్రామపంచాయతీ భవనాల స్థానంలో కొత్త గ్రామపంచాయతీ భవనాలను మంజూరు చేయడం జరిగింది. వాటి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. పై సమీక్షలో పంచాయతీరాజ్ ఈఈ, డీఈలు, ఏఈలు, కాంట్రాక్ట్ ఏజెన్సీలు, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని చూసి ఆశీర్వదిస్తున్నారు



**నల్లబెల్లి, జులై 9, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గంలో గత పాలకులు చేయలేనంత అనతికాలంలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదిస్తున్నారని ఇందులో భాగంగానే వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గుండ్లపహాడ్‌గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 8 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడంతో పాటు అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజా శ్రేయస్సు కు అనుగుణంగా చేపడుతామని ఆయన గుర్తు చేశారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు అనంతగిరి మల్లయ్య, మైపాల్, అనిల్, రవి, రమేష్, అఖిల్, రవితో పాటు మరికొన్ని కుటుంబాలు పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బైరపాక సుధాకర్, స్థానిక ఎంపిటిసి అజ్మీర లక్ష్మిసామ్య, ఉపాధ్యక్షుడు కల్వాల భగీరథరావు, నాయకులు కొండోజు వెంకన్న, కుమార్, మోహన్, లింగారెడ్డి, అనిల్, ఆదిరెడ్డి, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ కృషితో నర్సంపేటకు మెడికల్ కాలేజ్



**నర్సంపేట, జులై 9, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చొరవ కృషితో నర్సంపేట నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు జీవో జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసిఆర్‌కి వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యమ అనుచరుడు వారు మీద ఉన్న ప్రేమాభిమానాలతో చరిత్రలో నిలిచిపోయే విధంగా, వైద్య కళాశాల ఏర్పాటుతో పెద్ది సుదర్శన్‌రెడ్డి పాలనలో ఒక సువర్ణ అధ్యాయం చోటుచేసుకున్న సందర్భంగా నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ ఉద్యమ నాయకులు గౌరవ ఎమ్మెల్యేని శాలువాతో స్మరించి పూల బోకేను అందించి అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉద్యమ నాయకులు అప్పాల సుదర్శన్‌రావుల సతీష్, బైరి తిరుపతిరెడ్డి, పుట్టపాక కుమారస్వామి, షేక్ ఇర్ఫాన్, పులిగిళ్ల యాదగిరి, మేడిద శ్రీనివాస్, దోనాల రవి, ఆకారపు చందర్, ఎస్‌కే బబ్లూ, పల్నాటి సాంబయ్య, గొరబోయిన అశోక్, పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నమద్దల శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో విస్తరిస్తున్న బెల్ట్‌షాపులు, పట్టించుకోని ఎక్సైజ్‌శాఖ

**నర్సంపేట, జులై 9, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలో గ్రామాలలో బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా పెరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని జనత యూత్ కార్యనిర్వాహక కార్యదర్శి కోరుపోజు సురేష్ అన్నారు. నర్సంపేట పట్టణంలో చుట్టు పక్కల ఉన్న గ్రామాలలో బెల్ట్ షాపులు విస్తరించి యువత పెడదారి పట్టడానికి ప్రధాన కారణమవుతుందని అన్నారు. దీని వల్ల యువత మద్యానికి బానిసలుగా మారడమే కాకుండా కుటుంబాలు ధ్వంసం అవుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా ఎక్సైజ్‌శాఖ నిద్ర మేలుకొని బెల్ట్‌షాపులపై, బెల్ట్ షాపులలో నిర్వహిస్తున్న సిట్టింగ్‌లపై కఠిన చర్యలు తీసుకొని అక్రమంగా మద్యం అమ్మేవారి షాపులను సీజ్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో వలబోజు మధు, కళాధర్, హరిప్రసాద్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మతండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**చెన్నారావుపేట, జులై 9, ప్రభాతవార్త**

మండలంలోని ధర్మతండా గ్రామంలో ఆదివారం సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో గ్రామ పంచాయతీ పరిధిలోని భూక్యరామోజి ఇంటి నుండి 100 మీటర్ల రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ ఆంగోతు అరుణ వీరసింగ్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌళిక వసతుల ఏర్పాటుకు తమవంతు కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే సీతక్క జన్మదిన వేడుకలు

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదానం**

**రోగులకు పండ్లు పంపిణీ**



**ఏటూర్‌నాగారం, జూలై 09, ప్రభాతవార్త:** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు కేక్ కట్ చేసి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సామాజిక వైద్యశాలలో రక్తదానం చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అసెంబ్లీ కో ఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘులు మాట్లాడుతూ పేద ప్రేజల సంక్షేమమే ధ్యేయంగా పేదల అభ్యున్నతి కోసం నిత్యం పాటు పడే వ్యక్తి సీతక్క అని కొనియాడారు. ప్రతి పక్ష నాయకురాలిగా ప్రజా సమస్యలపై పోరాడి ప్రజల ఆధరాభిమానాలు పొందిన వ్యక్తి సీతక్క అన్నారు. సమస్య ఉన్న ప్రతి గ్రామానికి , కష్టం ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉండి ప్రజల మనసులలో సుస్థిర స్థానం పొందిన వ్యక్తి సీతక్క అని కొనియాడారు. రాబోయే రోజులలో సీతక్క మరెన్నో ఉన్నత పధవులు ఆధిరోహించి పేద ప్రజలకు అండగా నిలవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఖలీల్ ఖాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆయూబ్‌ఖాన్, యువజన నాయకుడు బండారు లక్ష్మణ్, టౌన్ అధ్యక్షులు సులేమాన్, మండల అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, ఎంపిటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, వావిలాల చిన్న ఎల్లయ్య, ఉప సర్పంచ్ కర్ల అరుణ, యలగందుల మాధవ్, గంజి స్వామి, చెన్నూరు బాలరాజు, కొండగొర్ల పోశయ్య, కట్కూరి రాధిక, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో శనివారం దివంగత మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పైడాకుల అశోక్ హాజరై వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి కార్యకర్తలు పంచుకున్నారు. ఇవ్వాళ మహానేత వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా మా ఘన నివాళులు అర్పిస్తున్నామని అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, జిల్లా నాయకులు కణతల నాగేందర్‌రావు, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సారయ్య, మండల ఉపాధ్యక్షులు తేళ్ల హరిప్రసాద్, ఎంపీటీసీ చాపల ఉమాదేవి నరేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ రాకముందే బదిలీలు పదోన్నతులు చేపట్టాలి

**ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్**

**ఎస్టీయు జిల్లా ప్రధానకార్యదర్శి శిరుప సతీష్ కుమార్**

**ములుగు, జూలై 8, ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ రాక ముందే ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు చేపట్టాలని ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఏళ్ల మధుసూదన్, శిరప సతీష్ కుమార్‌లు ఒక ప్రటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని, ఉపాధ్యాయులను వేర్వేరుగా చూస్తోందని, పాఠశాల విద్యారంగానికి ఉపాధ్యాయులు కీలకమని, అలాంటి ఉపాధ్యాయులు సమస్యలతో సతమతమైతే మంచి సమాజాన్ని ఎలా నిర్మిస్తారని అన్నారు. డీఈఓ, డిప్యూటి డీఈఓ, ఎంఈఓ, స్కూల్ అసిస్టెంట్లు పోస్టులు భర్తీ చేయకుండా ఉత్తమ ఫలితాలు ఎలా సాధిస్తారని వారు ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ వచ్చేలోపు నూతన పీఆర్సీ, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఐఆర్ ప్రకటించారని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా 2023 డీఎసీ ్స ఉపాధ్యాయులకు పాత ఫించన్ వర్తింపజేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పండిట్, పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని వారు తెలిపారు.





## పోచమ్మతల్లి ఆలయంలో అభిషేకాలు



**ఏటూర్‌నాగారం, జూలై 09, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆకులవారిఘన్‌పూర్ నందుగల శ్రీ పోచమ్మతల్లి ఆలయం నందు ఆదివారం ఎంపిటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్ ఆధ్వర్యంలో ప్రజలు అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందదర్భంగా వారు అమ్మవారికి గ్రామం సుభిక్షంగా ఉండాలని , కోరిని కోర్కెలు నెరవేర్చి చల్లచూపి ఉంచాలని వేడుకున్నారు. ఈ కార్యమ్రంలో భద్రయ్య, సత్యనారాయణ, గ్రామ పెద్దలు, మానసపల్లి ఆకులవారి ఘన్‌పూర్ ప్రజలు పాల్గొన్నారు.

## సీఐని సన్మానించిన హ్యూమన్ రైట్స్ సభ్యులు

**ఏటూర్‌నాగారం, జూలై 09, ప్రభాతవార్త:** స్థానిక సీఐ మండల రాజను ఆర్‌టిఐ మరియు హ్యూమన్ రైట్స్ సభ్యులు ఆదివారం మర్యాధపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పేద విద్యార్థుల కొరకు నోటు బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ రాజు మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయ, సహకారాలు అందించడం అభినందనీయ మన్నారు. యువత సేవా కార్యక్రమాలలో ముందుండాలని సూచించారు. ఎళ్లవేళలా తనవంతు సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఐ మండల అధ్యక్షుడు లొటపిటల రాజేష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెన్న భిక్షపతి, కూనూరు మహేష్ గౌడ్, అబ్జల్‌పాషా, జనరల్ సెక్రటరీ బుచ్చిబాబు, మనోజ్, సర్దార్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా


**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** పసర గ్రామంలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసులు రాహుల్ గాంధీపై వచ్చిన తీర్పుపై మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాలు చేపడతారని, ముందస్తు అరెస్ట్ చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ.. మోడీ లంతా కేడిలే అన్నందుకు రాహుల్ గాంధీపై సూరత్ జిల్లా కోర్టులో పరువునష్టం దావా కేసు వేస్తూ బీజేపీ ఎంపీ పిటిషన్ దాఖలు చేయగా ఆ పిటిషన్ విషయంపై గుజరాత్ హైకోర్టుకి స్టే ఇవ్వాలని కోరగా, అక్కడ కూడా చుక్కెదురు అయింది అని, రెండేళ్ల జైలు శిక్షను విధిస్తూ జిల్లా కోర్టుకు మద్దతు ఇవ్వగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కావాలని కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, గుజరాత్ జిల్లా కోర్టు ఇచ్చిన అక్రమ తీర్పుపై న్యాయ పోరాటం చేయకుండా మమ్మల్ని పోలీసులు అడ్డగించడం అప్రజాస్వామికం అని, ప్రజాస్వామ్యంలో పోరాటం చేసే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, అక్రమ అరెస్టులు మా పోరాటాన్ని ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు తేళ్ల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, పస్రా గ్రామ ఉపసర్పంచ్ బద్దం లింగారెడ్డి, పంగ శ్రీను, జక్కు రణదీప్, పత్రి మధు, ఎట్టి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సీతక్క జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకుందాం

**-తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్**



**తాడ్వాయి ప్రభాతవార్త:** ఆదివారం ఉదయం 11 గంటలకు తాడ్వాయి మండల క్యాంప్ కార్యాలయంలో జాతీయ మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకోవాలని, తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. కావున ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు, సీతక్క అభిమానులు, కార్యకర్తలందరూ హాజరై పుట్టిన రోజు వేడుక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా రాజన్న



**వెంకటాపురం(నూగూరు), జూలై 09, ప్రభాతవార్త:** మండలంకి చెందిన ఆటో యూనియన్ ఎన్నికలను ఆదివారం నాడు స్దానిక ఎఫ్‌సిఐ ప్రాంగణంలో నిర్వహించారు ఈఅద్యక్ష ఎన్నికను ఓటింగ్ పద్దతిలో ఏన్నిక జరుపుగా యూనియన్ అద్యక్షులుగా తాటిశెట్టి రాజన్న, మద్దుకూరి అనిల్ పోటిపడగా 49 ఓట్లతో రాజన్న గెలుపపోంది భారతీయ మద్దత్ సంఘ్(బిఎంఎస్) చెందిన ముత్యలమ్మ ఆటో యూని యన్‌కి అధ్యక్షుడిగా ఏన్నికైయ్యారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కరానికి కృషి చేస్తాను అని తనకి మద్దతు తెలిపి నా గెలుపుకి కృషి చేసిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కార్యవర్గాన్ని కూడా ఎన్నికున్నారు గౌరవ అధ్యక్షులుగా జయరాజ్, ముత్తయ్య ఉపాద్యక్షుడిగా సుధకర్, ట్రెజరర్‌గా విజయ్, కార్యదర్శిగా రమేష్, కార్యవర్గసభ్యులుగా సత్యం, వెంకటేష్, శ్రీనివాస్, రమేష్, సమ్మలు, మెహన్‌బాబు, సాంబంలను ఎన్నుకున్నారు.

# కాళేశ్వరం మిషన్ భగీరథ అవినీతిలో మీ వాటా ఎంత

ప్రదాని మోడిని ప్రశ్నించిన బలరాం బెల్లయ్య



ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

9సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో అవినీతి జరుతుందని బిజెపి రాష్ట్రనాయకత్వంతో పాటు సాక్షాత్తు దేశ ప్రదానికి కూడా 10సార్లు ఈఅవినీతిపై మాట్లాడారు. కాని అచరణలో మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఇంకా అత్తుకుని ఉంటున్నారని మోడి వరంగల్ సభ కేవలం బిఅర్ఎస్‌ను బలోపేతం చెయ్యడం కోసమే వచ్చినట్లుగా ఉందని కెసిఅర్ అవినీతిలో అసలు మీ వాటా ఎంత అని కేంద్ర మాజీమంత్రి బలరాంనాయక్, టిపిసిసి అదివాసీ చైర్మన్ బెల్లయ్యనాయక్ లు ప్రశ్నించారు. అదివారం బలరాంనాయక్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాళేశ్వరం బిఅర్ఎస్ ప్రభుత్వంకు ఎటియం అని చెప్పింది మీరే జైలు గదులు సిద్దంగా ఉందని చెప్పింది మీరే, కేంద్రంలో అదికారంలో ఉంది కూడా మీరే అలాంటప్పుడు ఇప్పటివరకు ఎందుకు అవినీతిని బయటపెట్టలేదు అంటే ఇందులో మీ బాగస్వామ్యం ఉంది బకాబట్టే ఏలాంటి చర్యలకు సిద్దంగాలేరు. దీంతోనే అర్దంచేసుకోవచ్చు బిజెపి బిఅర్ఎస్ బందంను తెలంగాణాలో బిఅర్ఎస్‌ను బలోపేతం చెయ్యడంలోనే బిజెపి నిమగ్నమైందని అందులో బాగమే కిషన్ రెడ్డికి అద్యక్ష పదవి ఇచ్చారని అన్నారు. మిషన్ భగిరథ, మిషన్ కాకతీయలో కెసిఅర్ వేలకోట్లు దోచుకున్నాడని చెప్పేది మీరే కాని ఏమి అనరు, ఎన్నికలకు కెసిఅర్ ఎన్నికోట్లు ఇచ్చాడో చెప్పాలని డిమాండ్ చేశారు. లిక్కర్ స్కాంలో సుసోడియా అరెస్ట్ చేశారు కాని సూతద్రారులైన కెజ్రీవాల్ జోలికిపోరు అట్లనే కవితజోలికి కూడా పోరు కవితను అరెస్ట్‌చేసినట్లుగా హడావుడి చేశారు కాని బిజెపికి బిఅర్ఎస్ బి టీంగా ఉండటం వల్లనే కవిత జోలికి పోలేదని ఇక బిజెపి కిషన్ రెడ్డి నాయకత్వంలో బిఅర్ఎస్‌ను ఏ విదంగా బలపడేటట్లు చెయ్యడం కోసమే తప్ప మరోటి లేదని వరంగల్ సభ ద్వారా మరోసారి ప్రజలకు అర్ధమైందని అన్నారు. వరంగల్ సభలో గిరిజనులకు అవమానం జరిగిందని గిరిజనుల కోసం నిరంతరం పోరాడిన పోరాడుతున్న రవిదంర్ నాయక్‌ను ఎందుకు వేదికపైకి అహ్వానించలేదన్నారు. కెసిఅర్ చల్లంగా ఉండాలని కోరుకునే కిషన్‌రెడ్డి ప్రేమేందర్‌రెడ్డిల తోనే సభ నడిచిందని రాజేందందర్ మాటల్లో పసలేదని అన్నారు. విభజన చట్టాలనను గాలి వదిలేసి తెలంగాణ ప్రజలను అవమాన పర్చారని అన్నారు. విభజన హామీ ప్రకారం అప్పటిప్రదాని మన్మోహన్‌సింగ్ ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చెయ్యాలని సూచించడం జరిగిందని కాని ప్రదాని నరేంద్రమోడి చివరికి ఈ రైల్వే కోచ్ ప్యాక్టరీని గుజరాత్‌కు తరలించుకు పోతే ఈ బిఅర్ఎస్ ఎంపిలు ఎందుకు ప్రశ్నించలేదని ప్రశ్నించారు. కవితను అరెస్టు చెయ్యలేదు అంటేనే బిజెపి బిఅర్ఎస్ బందం ఎంత ధృడంగా ఉందో అర్దం చేసుకోవచ్చునని ప్రజలు కూడా బిజెపిని బిఅర్ఎస్‌ను ఒకటిగానే చూస్తున్నారని, ఎందుకంటే అవినీతి జరిందగని గగ్గోలు పెట్టిన బిజెపి ఎందుకు దానిపై విచారణ జరపటంలేదో అంటే ఈఇద్దరి బదం ఎంత గట్టిగా ఉందో తెలుస్తుంది. అందువల్లనే బిజెపిలోకి పోవడానికి దరఖాస్తుచేసుకునే వారే లేరు అంటే పరిస్థితిని అర్దం చేసుకోచ్చు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని దీమాను వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ను వీడినవారు తిరిగి రావాలని ఇతరపార్టీకు చెందినవారు కాంగ్రెస్‌లోకి రావాలని కోరారు. ఈ సమావేశంలో కిసాన్ సెల్ జిల్లా అద్యక్షుడు తోటవెంకన్న, ఓబిసి జిల్లాఅద్యక్షుడు మేకలవీరన్న, మాజీ జడ్‌పిటిసి హెచ్ వెంటేశ్వర్లు, కిసాన్ సెల్ స్టేట్ కోఅర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య, ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకట్‌నాయక్, హరినాయక్ , నాయకులు మాధవపెద్ది అమరేందర్ రెడ్డి, ఎండిహరుణ్, విజయ, కరుణాకర్, భరత్‌నాయక్ , అరుణ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

# స్విమ్మింగ్‌ఫూల్‌ను ప్రారంభించిన చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



ప్రభాతవార్త- హన్మకొండ:

వాకన్ టాక్ విత్ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా పెద్దమ్మ గడ్డలోని వాకర్స్ కలిసి వారి సమస్యలపై చర్చించి రెడ్డిపురం దగ్గరలోని స్విమ్మింగ్ ఫుల్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై పనులను పరిశీలించి తగు సలహాలు సూచనలు చేశారు. స్విమ్మింగ్ ఫుల్ కమిటీ బాధ్యులను సన్మానించారు. వారికి ఎల్లప్పుడు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు బొంగు అశోక్‌యాదవ్, రవినాయక్, తోట వెంకన్న, డివిజన్ అధ్యక్షుడు డా. కంజర్ల మనోజ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మినారాయణ, సిమ్మింగ్ ఫూల్ కమిటీ గౌరవ అధ్యక్షుడు తోట వీరస్వామి, అధ్యక్షుడు డా. కంజర్ల మనోజ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మినారాయణ, సిమ్మింగ్ ఫూల్ కమిటీ గౌరవ అధ్యక్షుడు తోట వీరస్వామి, అధ్యక్షుడు అంకది రాజేందర్, ప్రధాన కార్యదర్శి అముజాల మల్లేషం, ఉపాధ్యక్షులు బొంగు కట్టస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి పోస్టర్ మేకింగ్ పోటీలు

మహబూబాబాద్ రూరల్, జూలై9, ప్రభాతవార్త

ఎస్‌సిఈఆర్‌టి హైద్రాబాద్ వారి ఆదేశాల ప్రకారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఈ నెల 11న జిల్లాస్థాయి పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నాడు. విద్యార్థుల్లో డ్రాయింగ్ నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. 1. సురక్షిత ఇంటర్నెట్, ఎలక్ట్రానిక్‌పరికరాల ఉపయోగం. 2. పర్యావరణ పరిరక్షణ అనే అంశాలపై ప్రభుత్వ పాఠశాలల్లో 8నుండి 10తరగతులు చదివే విద్యార్థులు మాత్రమే ఈ పోటీలకు అర్హులని తెలిపారు. ఒక పాఠశాల నుండి ఒక విద్యార్థికి మాత్రమే అవకాశం ఉంటుందని కావున హైస్కూల్ ప్రధానోపాద్యాయులు ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మహబూబాబాద్‌కు పంపాలని సూచించారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి బి. అప్పారావు సెల్:9849598281 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# పర్యవేక్షణ అధికారి గుప్పిట్లో సర్కిల్ I కార్యాలయం

ఆధార్ సెంటర్ బదిలీకి పరోక్షంగా అడ్డుపడుతున్న అధికారి


ఆఫీస్ సమస్యలు గాలికి వదిలేసి నిద్రమత్తులో అధికారి

సమస్యలను పట్టించుకోని అధికారితో డీసీకి తిప్పలు

అధికారిపై అసహనం వ్యక్తం చేస్తున్న సిబ్బంది

అధికారికి సహకరిస్తున్న ఉన్నతాధికారి ఎవరు





GREATER WARANGAL MUNICIPAL CORPORATION

వరంగల్ మహానగర పాలక సంస్థ

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని బల్దియాలోని ఓ ఉన్నతాధికారి సహకారంతో కాశిబుగ్గ సర్కిల్ 1 మున్సిపల్ కార్యాలయ పర్యవేక్షణ అధికారి (సూపర్డెంట్) కార్యాలయాన్ని గుప్పెట్లో పెట్టుకొని నియంతల ప్రవర్తిస్తూ తనకు సహకరించని సిబ్బందికి చుక్కలు చూపిస్తూ కార్యాలయానికి వచ్చిన ప్రజల సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా విధి నిర్వాహణలోనే నిద్రపోతూ తానే ఆఫీసుకు ఉన్నతాధికారిలా విధి నిర్వాహణలో సిబ్బందిపై అనవసర పెత్తనం చెలాయిస్తూ తనవారికి అన్ని విధాలుగా సహకరిస్తూ పక్షపాతం చూపిస్తున్నారని అంతే కాకుండా సమస్యలతో వచ్చిన వారికి పరిష్కారం చూపకుండా అడ్డుపడుతూ సర్కిల్ డిప్యూటి కమీషనర్‌ను పలుమార్లు పక్క ద్రోవ పట్టించి పరిస్థితులను సిబ్బందితో కలిసి తనకు అనుకూలంగా మార్చుకొని తనకు సంబంధించిన వారికే పనులు చేయిస్తూ కొంత మంది సిబ్బందితో కలిసి డిప్యూటి కమీషనర్ కూడా లేక్కచేయడం లేదని బహిరంగంగా చెప్పుకుంటున్నారని ఈ క్రమంలోనే గత సంవత్సరం 6-1-2022 అప్పటి వరంగల్ జిల్లా కలెక్టర్ బి. గోపాల్ ఐఏఎస్ అధికారి ఆధార్ సెంటర్ పీఈసీ వరంగల్ పోచమ్మమైదాన్ వార్డు నెంబర్ 7 బదిలీ కొరకై ప్రోసీడింగ్ కాపిని అప్పటి మున్సిపల్ కమీషనర్ పి. ప్రావీణ్యకు నివేదికను పంపించిన విషయం తెలిసిందే. సదరు బాధజతుడు ఈ విషయంపై నెలల తరబడి సర్కిల్ ఆఫీసులోని పర్యవేక్షణ అధికారుతో పాటు సిబ్బందిని సమ్ప్రదించినప్పటికి ఆ అధికారిపై ఉన్నన అధికారులతో మాట్లాడి ఆధార్ సెంటర్‌ను బదిలీ చేయిస్తామని అప్పట్లో సిబ్బందికి కొంత ముడుపు కూడా సమర్పించడం జరిగిందని బాధితుడు చెప్పుకోలేక ఆవేదన చెందుతున్నాడు. ఈ నేపథ్యంలోనే ఈ సమస్యపై విసిగి వేసారిన బాదిథుడు చేసేది ఏమి లేక 8 నెలల క్రితం సర్కిల్ డిప్యూటి కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డిని సంప్రదించి తన గోడును వెళ్లబుచ్చుకోగా అప్పటికే ఈ సమస్య నిర్వహణ అధికారి చేతిలో ఉన్నప్పటికి ఆయా శాఖల వారిని సంప్రదించాలని కాసేపు మన పరిధిలో లేదని ఈ విషయంపై లేనిపోని అపోహాలు సృష్టించి డీసీనీ పక్కదోవ పట్టించే ప్రయత్నం చేయగా విషయం తెలుసుకున్న ఆ ఉన్నతాధికారి సూపర్డెంట్‌పై మండిపడ్డారని సిబ్బంది మధ్య గుసగుసలు వినబడుతున్నాయి. ఈ సమస్యపై క్షుణ్ణంగా అధ్యాయనం చేసి జీహెచ్ఎంసి ఆఫీస్‌లోని ఓ ఉన్నతాధికారి సమ్ప్రదించిన తర్వాతే సర్కిల్ ఆర్‌వోతో అప్పటికి కమీషనర్‌కు సర్కిల్ కార్యాలయంలోని జనన మరణ ఆఫీసులోకి ఆధార్ సెంటర్ బదిలీకి అనుమతి ఆమోదించామని రిపోర్టు ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఆయన విజ్ఞప్తి మేరకు స్పందించిన అప్పటి ఇంచార్జి కమీషనర్ ప్రావీణ్య ఆధార్ సెంటర్ బదిలీకి ఆమోదించినట్లు సమాచారం. అయినప్పటికి ఏదో విధంగా ఆధార్ సెంటర్ బదిలీకి పరక్షంగా అడ్డుపడుతూ బల్దియాలోని ఓ ఉన్నతాధికారి సహకారంతో ఏదో విధంగా సమస్యలను సృష్టిస్తూ డిప్యూటి కమీషనర్‌కు కంటిమీద కునుకు లేకుండా ఒకరు ఇద్దరు సిబ్బందితో కలిసి డీసీనీ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అంతేకాకుండా కార్యాలయంలోకి మీడియాను కూడా అనుమతించవద్దని డీసీకి ఉచిత సలహాలు ఇస్తున్నాడని కార్యాలయమంతా కోడైకుస్తున్నది. ఇప్పటికీ 18 నెలలు గడిచిన తర్వాత ప్రస్తుతం మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్ బాషాషేక్‌కు ఈ ఆధార్ సెంటర్ బదిలీ నివేదికను డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి పంపించినట్లు సమాచారం. ఇప్పటికైనా కమీషనర్ స్పందించి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఈ ఆధార్ సెంటర్ స్థానాన్ని బల్దియా వ్యాపార సముదాయలలో గాని సర్కిల్ కార్యాలయంలోని జనన మరణ ఆఫీసులో అధికారులు తెలిపిన విధంగా కారాయి చెల్లిస్తామని నా అభ్యర్థను మన్నించి త్వరితగతిన ఆధార్ సెంటర్ బదిలీకి ఆమోదం తెలిపి న్యాయం చేయాలని సదరు బాధితుడు విజ్ఞప్తి చేస్తున్నాడు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ వెల్ఫేర్ సంఘం



మామునూర్ జూలై9 ప్రభాతవార్త:

మామునూర్ పోలీస్ బెటాలియన్ కు చెందిన 1990వ బ్యాచ్ వరంగల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం సభ్యులు వరంగల్ బిఅర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట వెల్ఫేర్ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. 1990వ బ్యాచ్ కు సంబంధించిన వెల్ఫేర్ వారికి, ఇతర పోలీస్ సంఘాలకు సమావేశాల కోసం కమిటీ హాల్ స్థలం కావాలని కోరాడం వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఇతర అధికారులతో చర్చించి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, అమీర్ పాషా, వెంకటేశ్వర్లు, బిక్షపతి, గోవర్ధన్, చంద్రమౌళి (డానియల్), శ్రీనివాస్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబవుతున్న ముల్కనూర్ బస్టాండ్

### 40 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ప్రయాణికుల కోరిక

**భీమదేవరపల్లిత జూలై9 ప్రభాతవార్త:**
ఎన్నాళ్లకు ఎన్నేళ్ళకు ఎదురుచూసి చూసి మహిళా ప్రయాణికుల ఇబ్బందులు గురైన సందర్భాలు కోకొల్లలు ముల్కనూర్ బస్టాండ్ వైనం ఇది మూత్రశాలలు సక్రమంగా లేకపోవడం బస్టాండ్ పరిసర ప్రాంతం అశుభ్రంగా అసంపూర్ణ నిర్మాణాలతో వెక్కిరిస్తూ ఉన్న బస్టాండ్‌ను హుస్నాబార్ ఎమ్మెల్యే చొరవతోముస్తాబు అవడం ప్రయానీకులు హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గత 40 సంవత్సరాల క్రితం బస్టాండ్ అసంపూర్ణ నిర్మాణాలతో నిర్మించడం జరిగింది. హుస్నాబార్ బస్టాండ్ నుంది సిద్దిపేట్ జనగాం కరీంనగర్ వరంగల్ హైదరాబాద్ సంగారెడ్డి జిల్లాలే కాకుండా అక్కన్నపేట్ వీలేరు ధర్మసాగర్ ఎలుకతుర్తి హుజురాబార్ హుస్నా బాద్ మండల పరిధిలో 20 గ్రామాల ప్రజలు దేశంలోత ప్రసిద్ధిగాంచిన మహిళా పాల డైరీ సంబంధించిన 200 గ్రామాల మహిళలు అంగన్వాడి 4 మండలాల కార్యకర్తలు డ్వాక్రా మహిళా సంఘం మహిళలు వరంగల్ జిల్లాకు విద్యాభ్యాసన కోసం యూనివర్సిటీ డిగ్రీ ఇంజనీరింగ్ ఇంటర్ విద్యార్థిని విద్యార్థులు ప్రయాణికులుగా బస్టాండ్ నుండి ప్రయాణిస్తూ ఉంటారు. ప్రయాణికుల కోసం సాకర్యాలు అయినా మంచినీటి మూత్రశాలలు సక్రమంగా లేవని మహిళా ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ దినపత్రికల్లో ప్రచురించిన కథనాలకు స్పందించిన స్థానిక ఎమ్మెల్యే చెరవతో టిఎస్ఆర్టిసి మేల్కొని ముల్కనూర్ బస్టాండ్ రంగులతో ముస్తాబ్ అవుతూ వివిధ సౌకర్యాలు ఏర్పాటు చేస్తుండడంతో హర్షం చేస్తున్నారు.



## వరంగల్ వార్త

## పీఏసీఎస్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**హసన్‌పర్తి జూలై9 ప్రభాతవార్త:**
హసన్‌పర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవన నిర్మాణానికి డీసీసీబి చైర్మన్ మార్నెని రవీందర్ రావుతో కలిసి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా సొసైటీ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లా రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతాపాక సునీత, జడ్పిటిసి రేణుకుంట్ల సునీత, మండల పార్టీ అధ్యక్షుడు బండి రజని కుమార్, పీఏసీఎస్ చైర్మన్ జక్కు రమేష్, గౌడ్, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్ రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గిన్నారు.

## ఘనంగా దుర్గాభాయి అమ్మవారి ఊరేగింపు

### మహారాష్ట్ర మారాఠీల ఆధ్వర్యంలో అమ్మవారి యాత్ర

### ఊరేగింపులో పాల్గొన్న కుసుమ సతీష్ బాబు

**వరంగల్ జూలై9 ప్రభాతవార్త:**
మహారాష్ట్ర మారాఠీ హిందువులకు ఆరాధ్య దైవం అయినా అంబా భవాన అమ్మవారిని భక్తులు ఎంతో భక్తితో పూజిస్తారు. ప్రతి సంవత్సరం ఆశాడ మాశంలో గుప్తా నవరాత్రుల తర్వాత ఈ అమ్మవారి పూజలు నిర్వహించి నగరంలో ఊరేగిస్తారు. ఆదివారం వరంగల్ నగరంలోని ఉర్సు కరీమాబాద్ నుండి నగంరలోని రాధిక టాకీస్ నగరప్రాంతంలో ఉన్న భవాని ఆలయం వరకు భవసాగర్ క్షత్రియ సమాజ్ ఆద్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్బంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు ఊరేగింపులో పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ వహారాష్ట్ర ప్రాంతంలో అత్యంత వైభవంగా నిర్వహించే అంబా భవాని ఊరేగింపు యాత్రలు వరంగల్‌లో నిర్వహించడం సంతోషం అన్నారు. సమస్త మానవాలిని రక్షంచే ఆ అమ్మలగన్న అమ్మ అంబా దుర్గ భవాని నగర ప్రజులను చల్లంగా చూడాలని కోరుకున్నారు. ఈ వేడుకల్లో 40వ డివిజన్ బిజెపి అధ్యక్షులు మాచర్ల చిన్నారావు, ఏబారే ప్రకాష్, మాచర్ల ధీనదయాల్, క్షీరసాగర రవినాథ్, యేభారే ప్రకాష్, లింగభత్తిని రంజిత్, గోగిలికార్ అనిల్, ఉత్సవ కమిటీ బాధ్యులు క్షీరసాగర శ్యాం, రత్నాకర్, అమర్నాద్, ఏబారే పండరీనాథ్, ముదులాకర్ రాము, ఊరేగింపు కమిటీ సభ్యులుత భక్తులు పాల్గొన్నారు.





## నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్

### అభినందించిన వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాబులాల్




**వరంగల్ క్రైం జూలై9 ప్రభాతవార్త:**
గ్రేటర్ వరంగల్ మహా నగరంలోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకొనుటకు హైదరాబాద్ మెహధీపట్నంకు చెందిన రేఖపల్లి శ్రీరామచంద్రమూర్తి అతని భార్య ప్రసన్న ఫ్యామిలీతో కలిసి ఉత్తరాఖండ్ చార్థాం యాత్రకి వెళ్తున్న క్రమంలో ఆదివారం వరంగల్ రైల్వే స్టేషన్లో ట్రైన్ దిగి ఆటో హ్యాండ్ బ్యాగ్ అందులో గల 1,05,000 వేల రూపాయలు, రెడ్మి ఫోన్‌ని ఆటో డ్రైవర్ రాతిపెల్లి శ్రీనివాస్ పోలీసులకు అందజేశారు. వరంగల్ ట్రాఫిక్ పోలీసులు భాదితుల వివరాలు తెలుసుకొని సదరు వ్యక్తులకు నగదు మొబైల్‌ను అందజేశారు. నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ శ్రీనికాస్‌ను వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్ అభినందించారు.

## సోషల్ మీడియా వేదికగా ఆక్టివ్ ఉండాలి

### ఎమ్మెల్యే అరూరి రమేష్, అరూరి విశాల్

**హసన్‌పర్తి జూలై9 ప్రభాతవార్త:**
సోషల్ మీడియా వేదికగా ప్రతీ ఒక్కరూ పార్టీ బటోపేతానికి కృషి చేయాలనీ, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే




అరూరి రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ఎర్రగట్టుగుట్ట సమీపంలో వరంగల్ జిల్లా సోషల్ మీడియా కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్‌తో ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సోషల్ మీడియా వారియర్స్ ఎప్పటికప్పుడు ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడమే కాకుండా వారు చేసే అబద్దపు ప్రచారులను ప్రజలకు అర్థం అయ్యే విధంగా వివరించాలని సూచించారు. ప్రభుత్వం, పార్టీ చేపట్టే ప్రతీ కార్యక్రమాన్ని సోషల్ మీడియా ద్వారా విరివిగా ప్రచారం చేయాలనీ తెలిపారు. గ్రామ స్థాయిలో సోషల్ మీడియా ద్వారా గ్రామంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పై సోషల్ మీడియా ద్వారా చర్చకు తీసుకురావాలని సూచించారు. అరూరి విశాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిత్యం సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని తెలిపారు. అంతే కాకుండా ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అనవసర ఆరోపణలను ఖండించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రజిని కుమార్, జడ్పిటిసి రేణిగుంట్ల సునీత, ఎంపీపీ సునీత తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులం ఐక్యమవుతాం నరేందర్‌కు సహకరిస్తాం

### మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి బిఆర్ఎస్‌లో చేరిక

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 32 డివిజన్‌కు చెందిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి బండి కుమారస్వామి ఆదివారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో తాము చేస్తున్న అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు నేడు బండి కుమారస్వామి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని అలాగే పార్టీకి వారి సేవలు ఎంతగానో అవసరమని వారు అన్ని విధులుగా సహాయ సహకారాలు పార్టీకి అందించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం బండికుమారస్వామి మాట్లాడుతూ మున్నూరు కాపులంతా ఐక్యమత్యంగా ముందుకు సాగుతూ ఎమ్మెల్యే నరేందర్‌కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, కార్పొరేటర్లు పల్లం పద్మరవి, మరపల్ల రవి, ముష్కమల్ల అరుణసుధాకర్, బిఆర్ఎస్ నాయకులు పోతు కుమారస్వామి, మండ వెంకన్న, 33వ డివిజన్ అధ్యక్షులు మిరపెల్లి వినయ్, వగిలిశెట్టి అనిల్, బొరిగం నాగరాజు, ఆడెపు బిక్షపతి, సంపత్ తదితరులు ఉన్నారు.



# రమణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**బచ్చన్నపేట, జూలై 9 ప్రభాతవార్త :**
జనగామ జిల్లా రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డికి మాతృవియోగం జరగగా ఆదివారం ఆయన స్వగృహమైన బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లిలో ఆయన తల్లి ఇర్రి రాములమ్మ పార్థీవ దేహానికి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతిపట్ల తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. అలాగే జనగామ నియోజకవర్గ కోఆర్డినేటర్ గుజ్జ సంపత్‌రెడ్డి, మండలంలోని సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్లు బీఆర్ఎస్ పార్టీ నేతలు నాయకులు, కార్యకర్తలు ఆమె మృతిపట్ల సంతాపం ప్రకటించారు. కాగా, రైతుబంధు మండల అధ్యక్షులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, దూడల కనకయ్యగౌడ్, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు వడ్డేపల్లి మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, భవాని, శశిధర్‌రెడ్డి, మల్లేశం, సునీతరాజు, వేణుగోపాల్, శ్రీనివాస్, జావిద్, షబ్బీర్ పాల్గొన్నారు.

## కేజీకెఎస్ ధర్నాను విజయవంతం చేయాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 9 ప్రభాతవార్త :**



తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జూలై 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్నె వెంకటమల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం విలేకరులతో వెంకటమల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల వృత్తిదారులకు ప్రభుత్వం ఇస్తామన్న లక్షరూపాయల ఆర్థిక సహాయాన్ని గీతకార్మికులందరికి ఇవ్వాలని అన్నారు. సభ్యత్వం కలిగి ఉన్న ప్రతీ గీతకార్మికునికి మోటారుబైకులు, స్టేఫీ మోకులు ఇవ్వాలని పేర్కొన్నారు. గీత కార్మికులందరికి సాధారణ మరణాలకు కూడా ఐదులక్షల రూపాయలు వచ్చే విధంగా గీతన్న బీమా పథకం అమలుచేసి ఎక్స్‌గ్రేషియా 10లక్షల రూపాయల వరకు పెంచాలన్నారు. సొసైటీలకు ఐదు ఎకరాల భూమి కేటాయించి కల్లుకు మార్కెట్, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలకు ప్రభుత్వం 5వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాల్లో కల్లుగీత కార్మిక కుటుంబాలకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని వెంకటమల్లయ్య డిమాండ్‌చేశారు.

## ఈనెల 10,11న జిల్లా వ్యాప్తంగా బ్యాంకుల ఎదుట ధర్నాచేయాలి

**జనగామ టౌన్, జూలై 9 ప్రభాతవార్త :**



జనగామ జిల్లా వ్యాప్తంగా బ్యాంకుల ఎదుట ధర్నాలు జయప్రదం చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యచందు నాయక్ కోరారు. ఈ సందర్భంగా భూక్య చందునాయక్ ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం కొత్తరైతులకు పంటరుణాలు ఇవ్వాలని, లక్ష లోపు పంట రుణాలను ఏకకాలంలో మాఫీచేసి తిరిగి కొత్తరుణాలు ఇవ్వాలని, రెన్యువల్ పేరుతో పాత రుణాలను కొత్త రుణాలుగా మార్చే బుక్ అడ్జస్ట్మెంట్ విధానం ఆపాలని బ్యాంకులో రైతుల ఖాతాలో జమ అయిన రైతుబంధు పథ్థ డబ్బులను పాత బాకీల కింద జమచేయడం మాను కవాలని, రైతుల బ్యాంకు ఖాతాలను హోల్డ్‌లో పెట్టిన బ్యాంకులు తక్ష ణమే హోల్డ్ నుంచి తీసి రైతుల డబ్బులు వారికి అందచేయాలని డిమాం డ్‌చేశారు. ఆర్‌బీఐ నిబంధనలు అమలుచేయని బ్యాంకు మేనేజర్లపై చర్య లు తీసుకోవాలని ఇప్పటికైనా నిబంధనలను అమలు చేస్తూ రైతులను ఆదుకోవాలని కోరారు.

## ఎస్ఆర్ డాక్టర్ సస్పెన్షన్

**జనగామ రూరల్, జూలై 9 ప్రభాతవార్త :**
జిల్లా ఆస్పత్రలో శనివారం పేషెంట్లపట్ల అనుచితంగా ప్రవర్తించిన సీనియర్ రెసిడెన్సీ(ఎస్ఆర్) డాక్టర్ పి.స్వరూప్‌ను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు సస్పెండ్ చేశారు. ఈ ఆర్డర్ తక్షణం అమలులోకి వచ్చిందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు తెలిపారు.

## జిల్లా ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**జనగామ టౌన్, జూలై 9 ప్రభాతవార్త :**



జనగామ జిల్లా ఆస్పత్రిలో ప్రజలకు సత్వరం మెరుగైన సేవలు అందించాలని సీపీఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిదగోపి ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లా ఖిలాషాపురం గ్రామానికిచెందిన శాగ కృష్ణ గత నెల 27వ తేదీన దెబ్బలుతాకి పక్కటెముకలు విరిగి జనగామ జిల్లా ఆస్పత్రిలో చికిత్సకోసం వెళ్లి మూడురోజులైనా తనను ఎవరూ పట్టించుకోలేదని జిల్లా వాట్సప్ గ్రూప్‌ల ద్వారా తెలియచేశారని తెలిపారు. జనగామ ప్రభుత్వ ఆస్పత్రిలో ఎవరూ పట్టించుకోవడం లేదనే ఆవేదనతోనే వాట్సప్ గ్రూప్‌లో పోస్టింగ్ పెట్టారని, చికిత్స అందని వారు ఇలా ఎందరో ఉన్నారని తెలియచేశారన్నారు. చికిత్సకోసం జనగామ జిల్లా ఆస్పత్రికి వస్తే వైద్యులు ప్రైవేటు స్కానింగ్‌సెంటర్లలో ఎక్స్‌రేలు తీయించి మందులు కూడా ఇవ్వకుండా మూడురోజులు ఉంచుకుని ఏమీకాదని తెలిపి పంపించారని, బాధను భరించలేక హైదరాబాద్‌లోని ఈఎస్ఐ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నట్లు తనతో వివరించారని గోపి తెలిపారు. ఇలాంటి పరిస్థితి ఎవరికి రాకుండా ఉండాలని కోరుకుంటు ఫోటోలు పంపించాడన్నారు.

## అమ్మఫౌండేషన్ ఆధ్వర్యంలోస్కూల్‌బ్యాగ్స్ పంపిణీ

**జనగామ టౌన్, జూలై 9 ప్రభాతవార్త :**
జనగామ పట్టణంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ బాగ్ హౌజ్ నిర్వాహకులు మోహినుద్దీన్, బషీరుద్దీన్, సుమైర్, ముబషిర్, ఇమ్రానన, షాహిద్ మానవతా ధృక్పథంతో వర్ధన్ ఆశ్రమంలోని చిన్నారులకు స్కూల్‌బ్యాగ్స్, బిస్కెట్లు, పెన్సిల్స్, పెన్నులు ఆదివారం అందచేశారు. ఈ సందర్భంగా అమ్మఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్యసలహాదారుడు వంగభీమ్‌రాజ్ మాట్లాడుతూ ఇండియన్ బ్యాగ్ హౌస్ నిర్వాహకులు మానవతా ధృక్పథంతో వర్ధన్ ఆశ్రమంలో స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారని ప్రతీ ఒక్కరు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో విద్యపై పిల్లలకు నోట్‌బుక్స్ స్టేషనరీ, ఫిజికల్ ఫిట్నెస్ కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో టీమ్ సభ్యులు సల్ల మహేశ్, మద్దెల కార్తిక్, బింగి నర్సింహులు, లఖాన్‌సింగ్, పండగ నరేష్, నాగరాజ్ పాల్గొన్నారు.




## జాతీయస్థాయి ఎన్‌టీఏలో ఆల్ ఇండియా 23వ ర్యాంకు సాధించిన బండిపెల్లి సాత్విక్

**పాలకుర్తి, జూలై 9 ప్రభాతవార్త :**



గతంలో స్థానిక సుధా టెక్నోస్కూల్‌లో నవోదయ సీట్ సాధించిన విద్యార్థి లక్ష్మీనారాయణపురం గ్రామ వాసి పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న బండిపల్లి మారయ్య కుమారుడు సాత్విక్ 2023లో కేంద్ర ప్రభుత్వ ఆదీనంలో నడిచే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన 9వ తరగతి ఎంట్రెన్స్ పరీక్ష ఫలితాలలో ఆల్ ఇండియా 23వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. దీని ద్వారా దేశంలోనే అత్యుత్తమ స్కూల్‌లో కేంద్ర ప్రభుత్వం పూర్తి భారంతో పై తరగతులు చదువుకోవడానికి అవకావం కలుగుతుంది. ఈ సందర్భంగా సుధాటెక్నో స్కూల్ డైరెక్టర్ రాపాక విజయ్, పలువురు గ్రామవాసులు సాత్విక్‌ను అభినందించారు.

## అర్చకుల జీతభత్యం పెంచడంపట్ల హర్షం



**రఘునాథపల్లి, జూలై 9 ప్రభాతవార్త :**
మండలంలో దీప, దూప నేవేద్యపథకం కింద ఉన్న దేవాలయాలకు రాష్ట్ర సీఎం కేసీఆర్ రూ.6వేల నుంచి పదివేల వరకు జీతభత్యాన్ని పెంచడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ రఘునాథపల్లి మండల డీడియన్ అర్చకులు కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మట్లాడుతూ సీఎం కేసీఆర్ దేవాలయాలు, అర్చకుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారని, ఇందుకుగాను తెలంగాణలో ఉన్న మొత్తం దేవాలయాలు 6వేల దీప దూప నైవేద్యం కింద ఉన్న దేవాలయాల అర్చకుల అందరితో కలిసి త్వరలో హైదరాబాద్‌లో భారీ ఎత్తున బహిరంగసభ ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు శ్రీ త్రిపురారి మనోహర్‌శర్మ, మండల అధ్యక్షులు పాగాల సాయిశివప్రసాద్, మండల ఉపాధ్యక్షులు నందిగామ పురుషోత్తం శర్మ, మండల కార్యదర్శి పాగాల రాజసంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

## ఉచితంగా డ్రైవంగ్‌లైసెన్స్‌కోసం దరఖాస్తుల స్వీకరణ

**జనగామ టౌన్, జూలై 9 ప్రభాతవార్త :**



జనగామ నియోజక`వర్గంలో యువతీ యువకులకు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి క్యాంపు కార్యాలయంలో బారాస కోఆర్డినేటర్ గుజ్జ సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు లైసెన్స్ కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని గుజ్జసంపత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో 500మందికి పైగా యువత పాల్గొని దరఖాస్తులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ యువత అధ్యక్షులు ఉల్లెంగుల సందీప్, మిద్దెపాక లెనిన్, మహ్మద్ జావిద్, బొంకుఇరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీని కలిసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముక్కెర తిరుపతిరెడ్డి

**బచ్చన్నపేట, జూలై 9 ప్రభాతవార్త :** దేశంలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వివిధ మార్పులు నవ భారత నిర్మాణానికి పునాదులు వేశాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముక్కెర తిరుపతిరెడ్డి అన్నారు. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి ప్రనధాని నరేంద్ర మోడీ శనివారం వరంగల్ నగరానికి విచ్చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సబలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముక్కెర తిరుపతిరెడ్డి ప్రధాని మోడీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ముక్కెర



మాట్లాడుతూ పేదరిక నిర్మూలన సుపరిపాలన ద్వారా దేశాన్ని ఏ విధంగా అభివృద్ధి పథంలో నడిపించాలో ప్రధాని మోడీ గత ఎనిమిదేళ్లుగా నిరూపిస్తున్నారన్నారు. కుటుంబ రహిత అవినీతి రహిత పరిపాలన దేశ ప్రగతికి వెన్నుముకగా నిలిచిందన్నారు. గత 60ఏండ్ల కాంగ్రెస్ పాలనలోని రహదారుల అభివృద్ధి విస్తరణతో పోలిస్తే మోడీ అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిదేళ్లలో 73శాతం పెరిగిందన్నారు. దేశాన్ని ప్రపంచంలో ఒక అద్భుత శక్తిగా నిలబెట్టిన ఘనత మోడీదే అన్నారు. ప్రధానిని కలిసిన వారిలో దబ్బగుంటపల్లి గ్రామ సర్పంచ్ ముక్కెర కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ నీల శైలజ, రమేష్ పాల్గొన్నారు.

## చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**రామడుగు ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెలిచాల గ్రామంలో ఆదివారం పెద్ద చెరువులో గుర్తు తెలియని వ్యక్తి (35) మృతదేహం లభ్యమైనట్లు స్థానిక ఎస్సై కె. అంజయ్య తెలిపారు. మృతుడికి సంబందించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే పోలీసులను సంప్రదించాలని కోరారు. శవపంచనామ అనంతరం మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సంఘ భవన నిర్మాణ అదనపు నిధుల కేటాయింపు



**గంగాధర ప్రభాతవార్త:** గంగాధర మండలంలోని వెంకటయ్యపల్లి గ్రామంలో కుర్మ సంఘ భవనానికి మిగులు పనికి అదనంగా 4 లక్షల రూపాయల ప్రొసిడింగ్‌ను చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అందజేసినట్లు వెంకటయ్యపల్లి సర్పంచ్ సిరమల్ల మేఘరాజ్ తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు టీషర్ట్‌ల పంపిణి

**గంగాధర ప్రభాతవార్త:** కరీంనగర్ జ్యోతినగర్‌లో జరిగే పొచమ్మ బోనాలకు మా ఊరి సినిమా యూట్యూబ్ చానల్ అదినేత చెలిమల్ల కిరణ్ డప్పు కళాకారులకు టీషర్ట్‌లను సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్ చేతులమీదుగా అదివారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాకారులు ప్రోత్సహించడంలో తన వంతు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులు పాల్గొన్నారు.



## ఘనంగా పోచమ్మ బోనాలు



**చొప్పదండి ప్రభాతవార్త:** పట్టణంలోని రామ్‌నగర్‌లోని పద్మశాలి కులస్తులందరూ పోచమ్మ బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బోనాలను రామ్‌నగర్‌లోని ప్రతి పద్మశాలి ఇంటి నుండి ఒక్కొక్క బోనం బయలుదేరి చొప్పదండి పురవీదుల గుండా శోభయాత్రగా పొచమ్మ దేవాలయం వద్దకు వెళ్లి పొచమ్మ తల్లికి భక్తి శ్రద్దలతో బొనాన్ని, నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలందరూ, భక్తులు చాలా భక్తి శ్రద్దలతో డప్పులతో చిన్న పిల్లలందరూ డాన్సులు చేస్తూ ఆనందోత్సవాలతో ఊరేగింపుతో బయలుదేరి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి పద్మశాలి కుల సంఘ అధ్యక్షులు దండేరాజయ్య, మెరుగు లక్ష్మణ్, రుద్ర సుధాకర్, సామల కృష్ణహరి, రాంనగర్ భక్త హనుమాన్ మండలి తదితరులు పాల్గొన్నారు.

## రహదారులు ఇలా.. ప్రయాణం ఎలా...

**- అధ్వాన్నంగా రాంరావుపల్లి -ఎన్గల్ రహదారులు**



**చందుర్తి, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షాలకు రహదారులు అధ్వాన్నంగా మారడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం నుండి రామారావుపల్లె గ్రామానికి వెళ్లే రహారి అధ్వాన్నంగా మారడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కిష్టంపేట గ్రామం నుండి రామారావుపల్లె వరకు కిలోమీటర రహదారి వర్షానికి పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో ఈ రహదారి గుండా ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి కూడా ఇబ్బందిగా మారింది. అలాగే ఎన్గల్ గ్రామంలో బైపాస్ రహదారి వర్షానికి పూర్తిగా దెబ్బతినడంతో గుంతలమయమైంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లును వివరణ కోరగా కిష్టంపేట-రామారావుపల్లె, ఎన్గల్ రహదారి నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.

పాలకుర్తి వార్త

## అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని సాంబయ్యపల్లి గ్రామంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి 4 లక్షల రూపాయల ప్రొసిడింగ్‌ను ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అందజేశారు. ఈ సందర్భంగా సాంబయ్యపల్లి గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు గ్రామ ప్రజల పక్షాన గ్రామ సర్పంచ్ కొత్తపల్లి రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లింగంపల్లి అశోక్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మాచర్ల రవీందర్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఉదారం వేణు, గ్రామ నాయకులు సందవేని సతీష్, కొత్తపల్లి కరుణాకర్, కవిత, నిర్మల, లక్ష్మి, లావణ్య, లచ్చవ్వ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆటో సంఘం అధ్యక్షునిగా చీకట్ల శంకర్



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి భారత్ మినిడోర్ అప్పె ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులుగా చొక్కల లక్ష్మణ్ ఆద్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులుగా చీకట్ల శంకర్, ఉపాధ్యాక్షులుగా చొక్కల్ల రమేష్, కోశాధికారిగా రేగుల సతీష్, ప్రధాన కార్యదర్శిగా ముంజాల సాగర్, ముఖ్య సలహదారులుగా పాలూరి ప్రసాద్, యామ తిరుపతి, మల్యాల సత్తయ్య, రేగుల రమేష్, ఎగోల్లపు రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా చిల్ల మల్లేశం, చుంచు భూమయ్య, తోడేటి శ్రీనివాస్, తడగొండ వెంకటేషం, లంక రవి లను ఎన్నుకున్నారు.

## పలు ఆసుపత్రులను సందర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.** పెద్దపల్లి నియోజక వర్గంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు స్థానిక కరీంనగర్, పెద్దపల్లిలోని ఆసుపత్రుల్లో అడ్మిట్ కాగా, ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నల్ల ఫౌండేషన్ నిర్వహకులు నల్ల మనోహర్ రెడ్డి వారిని పరామర్శించి, మెరుగైన వైద్యం కోసం డాక్టర్స్‌తో మాట్లాడి, అలాగే నిరుపేద కుటుంబాలకు చెందిన పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని, అనునిత్యం పలు ఆసుపత్రులను సందర్శించి, యాజమాన్యంకు వారి ఆర్థిక స్థితిగతులను వివరిస్తూ పేషంట్స్‌కు ఆర్థిక సహాయం అందజేశారు. దీంతో పేషంట్ బంధువులు నల్ల మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.




## సింగరేణిలో ప్రశాంతంగా టీఅండ్ఎస్ గ్రేడ్ డీ పోస్టుల రాత పరీక్ష



కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 9 - ప్రభాతవార్త: సింగరేణి సంస్థలో జూనియర్ కెమిస్ట్, జూనియర్ టెక్నికల్ ఇన్‌స్పెక్టర్ టీ అండ్ ఎస్ గ్రేడ్ డీ పోస్టుల భర్తీ కోసం అంతర్గత అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహించారు. ఆదివారం స్థానిక మహిళా జూనియర్ కళాశాలలో ఈ పరీక్ష జరిగింది. మొత్తం 20 పోస్టులకు 492 మంది అభ్యర్థులకు హాల్ టిక్కెట్లు జారీ చేయగా 426 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో సీసీ కెమెరాల నిఘా మధ్య నిర్వహించారు. జీఎం సెక్యూరిటీ బీఆర్ దీక్షితులు, డీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్, డీజీఎం విజిలెనస్ వీఎన్‌వీఎస్ఆర్ శాస్త్రీ, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శారద, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## లావుడ్యా శాంతి కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖులు

జూలూరుపాడు, జూలై 9 - ప్రభాతవార్త:



ఇటీవల తుపాకి కాల్పుల్లో గాయపడి చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన లావుడ్యా శాంతి కుటుంబాన్ని వ్యవసాయ శాస్త్రవేత్త ఫనేందర్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్ రాథోడ్‌లు ఆదివారం పరామర్శించారు. మండలంలోని భోజ్యాతండాకు చెందిన శాంతి ఇటీవల నాటు తుపాకీ తూటాకు తీవ్రంగా గాయపడగా హైదరాబాద్‌లోని ఉస్మానియా స్మృతిలో చికిత్స పొందిన అనంతరం ఇంటికి వచ్చారు. తనకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న వారు ఆమెను పరామర్శించి తమవంతు సాయంగా రూ.5 వేలు ఆర్థిక అందించి అందించి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్యా కిషన్ లాల్, మాలోత్ గన్యా నాయక్, ధరంసోత్ స్వామి నాయక్, వాంకుడోత్ కిషన్ నాయక్, బదావత్ తావుర్యా నాయక్, హాతీరాం నాయక్‌లు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

కొత్తగూడెం, జూలై 9 - ప్రభాతవార్త: సోమవారం ఐడీవోసీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జరగనుందని డీఆర్వో అశోక చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అన్ని శాఖల అధికారులు ఈ గ్రీవెన్స్‌కు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పారు.

## జూలూరుపాడులో బోనాల సందడి

### - బోనమెత్తిన యువత

జూలూరుపాడు, జూలై 9 - ప్రభాతవార్త:



ఆషాడమాసం ఆదివారాన్ని పురస్కరించుకొని జూలూరుపాడు మండలంలో ప్రజలు బోనమెత్తారు. జూలూరుపాడులో మహిళలు యువతులు భక్తిశ్రద్దలతో బోనాన్ని నెత్తిన పెట్టుకొని రామాలయం నుంచి పురవీధుల మీదుగా పావకొల్లు రోడ్డులో ఉన్న కోటమైసమ్మ ఆలయానికి ప్రదర్శనగా చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించిన అనంతరం కోట మైసమ్మకు బోనాలు సమర్పించారు. ప్రతీ ఏటా కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా అమ్మవారిని కొలుస్తూ ఆషాడమాసంలో బోనాలు ఎత్తే ఆనవాయితీలో భాగంగానే బోనమెత్తిన మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడిపంటలు చల్లంగా ఉండాలని, ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని మొక్కుకున్నారు. కొందరు భక్తులు కోరిన కోర్కెలు తీరడంతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి నేరెళ్ల కుంట శ్రీనివాసరావు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ధ్వజస్తంభానికి భకునతలు మన్నే ఉదయభాస్కర్ పద్మ, తాతా చంద్రశేఖర్ వాణి దంపతులు ఇత్తడి తాపడం చేయించారు.

## కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 9 - ప్రభాతవార్త:



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు చెల్లిస్తున్న విధంగా జీవోనంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ అధ్యక్షతన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును ఆదివారం కలిశారు. వినతి పత్రాన్ని అందించారు. అందరికీ వైద్య సౌకర్యం కల్పించాలని, పండుగ పూట డ్యూటీ చేస్తే మూడు మస్టర్లు ఇవ్వాలని, ఆదివారం డ్యూటీ చేసే వారికి వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న క్వార్టర్లను వారికి కేటాయించాలని కోరారు. ఈ విషయం సీఎండీ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గూడెల్లి యాకయ్య, రాసూరి శంకర్, బావు సతీష్, అనీల్, బానబోయిన రవి, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ పోరాటం వల్లనే అత్యాధునిక ఆటో బ్లడ్ శాంపిల్ అనలైజర్ ఏర్పాటు

కొత్తగూడెం టౌన్, జూలై 9 - ప్రభాతవార్త:



సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో గత రెండు సంవత్సరాలుగా లేబరేటరీలో మొరాయిస్తున్న బ్లడ్ శ్యాంపిల్ అనలైజర్ వల్ల రోగులు రోగ నిర్ధారణ కాక, బయట బ్లడ్ టెస్టులకు అధిక ఫీజులు చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతుండటంతో ఏఐటీ యూసీ పలు మార్లు ఆందోళనలు చేసి పలు వినతి పత్రాలను డైరెక్టర్‌కు పాకు సమర్పించారు. ఇందుకు స్పందించిన డైరెక్టర్ ఎంతో అత్యాధునిక సౌకర్యాలు స్టాండర్డ్స్ కలిగిన వేగవంతంగా రిపోర్టులు ఇచ్చే బ్లడ్ శాంపిల్ ఆటో అనలైజర్‌ను కొని లాబరేటరీలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సెంట్రల్‌ఆర్గనైజింగ్ సెక్రటరీ వంగా వెంకట్ కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా శాఖ ఏర్పాటు

### - జిల్లా అధ్యక్షుడిగా ఆంగోత్ వెంకటేష్

కొత్తగూడెం టౌన్, జూలై 9 - ప్రభాతవార్త:





జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఎన్నికల ఇంచార్జి రమేష్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, గౌరవ అతిథి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోలోజు రాంమూర్తి, ఈసీ మెంబర్ కోటగిరి సతీష్‌గౌడ్‌లు పాల్గొని జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా ఆంగోత్ వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా యాకూబ్‌పాషా, ప్రచార కార్యదర్శిగా బానోత్ మనోజ్, కొండపల్లి రాకేష్, పెనుబల్లిసాగర్, చాపా భాను ప్రకాష్, ఈసీ మెంబర్‌గా గుగులోత్ నవీన్‌లతో పాటు పలువురిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రమేష్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రాజేష్ నాయక్, ములుగు జిల్లా అధ్యక్షుడు అజ్మీరా దేవీసింగ్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## బోనమెత్తిన యువత

చండ్రుగొండ, జూలై 9 - ప్రభాతవార్త:



ఆషాడమాసం ఆదివారాన్ని పురస్కరించుకొని మండలంలోని మహిళలు బోనం ఎత్తారు. మహిళలు యువతులు పిల్లలు భక్తిశ్రద్దలతో బోనాన్ని నెత్తిన పెట్టుకొని పురవీధుల మీదుగా చెరువు కట్టపై ఉన్న అమ్మోరు ఆలయానికి ప్రదర్శనగా చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించి బోనాలు సమర్పించారు. ప్రతీ ఏటా కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా అమ్మవారిని కొలుస్తూ ఆషాడమాసంలో బోనాలు ఎత్తే ఆనవాయితీలో భాగంగానే బోనమెత్తి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడిపంటలు చల్లంగా ఉండాలని ప్రజలంతా సఖశాంతులతో వర్ధిల్లాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రశ్నించే వారికే పట్టం కట్టాలి

### - యువత రాజకీయాల్లోకి రావాలి: కామేష్

కొత్తగూడెం, జూలై 9 - ప్రభాతవార్త: ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నించే వారికే పట్టం కట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం బూడిగడ్డ బస్తీ 2వ వార్డులో పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిస్వార్ధంగా, నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే స్థానికుడిని ఎన్నికల్లో ఎన్నుకోవాలని కోరారు. యువత రాజకీయాల్లోకి రావాలని 75 ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో అవినీతి పేరుకుపోయిందని, దాన్ని అంతమొందించాలంటే యువత ద్వారానే సాధ్యమన్నారు. ఎన్నికలకు ఆరు నెలలు ముందు డబ్బు సంచులతో ఊళ్లలో మకాంలు వేసి ఓట్లకు డబ్బు పంపిణీ చేసి పబ్బం గడుపుకుంటున్నారని, అటువంటి వారికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, నాగుల రవికుమార్, వంగా రవిశంకర్, పోలె కనకరాజు, మాలోత్ పూర్ణ పాల్గొన్నారు.



# సిఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం



**మహబూబాబాద్, జూలై 9, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఇచ్చిన మాట ప్రకారం నేడు లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూంలు పంపిణీ చేసి ఇవ్వడం జరిగిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు ధరఖాస్తు చేసుకొని ఎంపికైన వారికి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. మరికొన్ని నిర్మాణాలు చివరిదశకు చేరుకున్నాయని అవి పూర్తికాగానే వాటిని కూడా పేదలకు పంచుతామన్నారు. ప్రతి పేదవాడికి తప్పకుండా సొంత ఇంటి కల నెరవేరుస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అన్నారు. సిఎం కేసీఆర్ నిత్యం పేదల పక్షాన నిలబడుతూ వారిని అభివృద్ధి పథంలో నడిపేందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నాడని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో ఆ పథకాలే పార్టీలో అగ్రపథంలో నిలబెడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రాంమోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, నాయకులు మార్నేని వెంకన్న, చిట్యాల జనార్ధన్, గద్దె రవి, గోగుల రాజు, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక


**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై 9, ప్రభాతవార్త**

పద్మశాలి సంఘం నూతన పట్టణ కమిటీని స్థానిక వెంకటేశ్వర బజారులోని పద్మశాలి సంఘం భవనంలో ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షునిగా గద్దె రవి, ప్రధాన కార్యదర్శిగా కూరపాటి శ్రీనివాస్, కోశాధికారిగా కల్వకుంట్ల శ్రీనివాస్, మరికొంతమంది సభ్యులతో కలసి ఎన్నుకున్నారు. అఖిలభారత పద్మశాలి సంఘం పరిశ్రమ, విభాగ వైస్‌చైర్మన్ హనుమాండ్ల వెంకటేశ్వర్లుతో నూతన కార్యవర్గానికి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. సంఘం బలోపేతానికి కృషిచేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న, కొమాకుల రాజేశ్వర్, ముల్కు కృష్ణమూర్తి, చెలమల్ల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ సీటు గెలిపించే బాధ్యత నాదే

**కురవి, జూలై 9, ప్రభాతవార్త**

డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషిచేయాలని, డోర్నకల్‌లో కాంగ్రెస్ అభ్యర్ధి రాంచందర్‌నాయక్ గెలపుకోసం తనవంతు కృషిచేస్తానని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని అన్నిమండలాల అధ్యక్షులతో రాంచందర్‌నాయక్ ఆధ్వర్యంలో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్‌కంచుకోట అని నియోజకవర్గాన్ని గెలిపించుకునే బాధ్యత నాదేనని, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామపార్టీ అధ్యక్షులు పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో రావణకాష్టను అంతమొందించేందుకు ప్రతి కార్యకర్త చురుగ్గా పనిచేయాలని కోఆరరు. కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటానని, ఎవరికి ఏ ఆపద వచ్చినా శీనన్న అని గడప తొక్కితే నాదాంట్లో ఉన్న కొద్దిసాయం చేస్తానన్నారు. డోర్నకల్‌లో ఎవరు అనారోగ్యంతో ఉన్నా ఉచితంగా వైద్యం చేస్తున్న డాక్టర్ రాంచందర్‌నాయక్ మంచి మనసున్న నాయకుడని కొనియాడారు. అనంతరం కురవి మండల నాయకుల ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో మూడు లింగన్ననాయక్, మరికొంతమంది నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# విశ్వబ్రహ్మణ జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం



**మహబూబాబాద్, జూలై 9, ప్రభాతవార్త**

జిల్లా విశ్వబ్రహ్మణ జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం జరిగింది. సీనియర్ జర్నలిస్టు గుండోజు దేవెందర్‌చారి అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మొదటగా విశ్వకర్మ భగవాన్‌కు గౌరవ వందనం చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు తూములూరి నారాయణచారి మాట్లాడుతూ.. విశ్వబ్రహ్మణ జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, జాతికోసం జర్నలిస్టులు చేయాల్సిన కృషిని దిశానిర్ధేశం చేశారు. జిల్లా అధ్యక్షుడు గుండోజు శ్రీనివాస్ మాట్లాడుతూ.. జిల్లాలో విశ్వబ్రహ్మణ జర్నలిస్టులు ఐకమత్యంతో లక్ష్యసాధన కోసం ముందుకు సాగాలని సూచించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో విశ్వబ్రహ్మణ జర్నలిస్టుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరంటి ముఖేష్, స్టేట్ కమిటీ మెంబర్స్ గుండు దేవెందర్, శ్రీపాద శ్రీనివాసచారి, కోశాధికారి గుండోజు సుబ్రహ్మణ్యశాస్త్రి, చంద్రబాబు, సాంబశివ, విక్రమ్, అశోక్, పూర్ణచందర్‌రావు, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే సీతక్క జన్మదిన వేడుకలు



**మహబూబాబాద్, జూలై 9, ప్రభాతవార్త**

ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క పుట్టినరోజు సందర్భంగా ఆదివారం జిల్లాకేంద్రంలోని బెల్లయ్యనాయక్ క్యాంపు కార్యాలయంలో ఎస్టిసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్ పాల్గొని మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల కోసం, ఆదివాసి గిరిజనుల హక్కుల కోసం సీతక్క చేస్తున్న కృషి అమోఘం అని, ఆమె ఆయురారోగ్యాలతో నిండు నూరెళ్లు చల్లాగా ఉంటూ ఆమె ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ జిల్లా నాయకులు బొడ రవినాయక్, వెన్నమల్ల వెంకటస్వామి, ఎస్ యాకుబ్, షేక్ అమీర్, దుర్గేష్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం



**మరిపెడ, జూలై 9, ప్రబాతవార్త**

మృతుని కుటుంబానికి అన్నివిదాలుగా అండగా ఉంటామని డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని తండాధర్మారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందన టిఆర్ఎస్ నాయకుడు లకావత్ రాంజీనాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించాడు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశాడు. ఆయన వెంట ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, మాజీ ఎంపిపి గుగులోతు వెంకన్న, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో మహబూబాబాద్‌ను జయప్రదం చేయాలి

**మహబూబాబాద్, జూలై 9, ప్రభాతవార్త**

ఎస్టిల హక్కుల సాధనకై నంగారబేరి లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల 30న స్థానిక విఆర్ఎన్ గార్డెన్‌లో తలపెట్టిన ఛలో మహబూబాబాద్ సభలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గిరిజన సామాజిక చైతన్యవేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట సంబందిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గిరిజన ప్రజలను విచ్ఛిన్నం చేయడానికి పన్నాగం పన్నిందని అందులో భాగంగానే 11బిసి కులాలను 35లక్షల జనాభా షెడ్యూల్ తెగలో కలుపడానికి అసెంబ్లీలో తీర్మాణం చేసి కుటీల ప్రయత్నానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కులాలను ఎస్టీజాబితాలో చేర్చినట్లైతే గిరిజన ప్రజల మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బంజార మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్‌నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్, బానోత్ రమేష్‌నాయక్, గుగులోతు దేవి, భూక్య లక్ష్మి, బానోత్ లక్ష్మి, కేలోతు రమేష్‌నాయక్, సాయినాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సేవ చేసే గుణాన్ని కలిగి ఉండాలి

**మరిపెడ, జూలై 9, ప్రభాతవార్త**

ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవ చేసే గుణాన్ని కలిగి ఉండాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని బీచ్‌రాజుపల్లి గ్రామంలోని అతని నివాసంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు ఎంపిపి పదవి చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారిరువురి దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నవీన్‌రావు మాట్లాడుతూ.. గ్రామాలలో చిన్నా, పెద్ద, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అందరిని సమాన దృష్టితో చూస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని అన్నారు. పనిచేసే వారికి పదవులు అవసరం లేదన్నారు. పదవి లేకండా ప్రజలకు సేవ చేసినప్పుడే వారి గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని అన్నారు. వారి వెంట వైస్ ఎంపిపి అశోక్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు రఘురాం, వివిధ గ్రామాల ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలకు మాజీ కేంద్రమంత్రి పరామర్శ

ఇనుగుర్తి, జూలై 10, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్ ముప్పారం గ్రామానికి చెందిన రామగిరి శేఖరం చారీ,అలువాల శంకర్ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నెల్లికుదురు మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,స్థానిక మండల కాంగ్రేస్ అధ్యక్షులు కురెల్లీ సతీష్,మండల నాయకులు చందు నాయక్, పిసిసి మాజీ అధికారి నరేష్ గౌడ్, గ్రామపార్టీ నాయకులు పిట్టల నరేష్, కాలేరు శివాజీ, గుర్రం



శివ,గువ్వ యాకన్న, కాలేరు రవి,జగన్, కొండ సంధీప్, రాజు,గాడిపెల్లి బుచ్చయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబాన్ని ఆదుకున్న ఎంపి రవిచంద్ర

ఇనుగుర్తి, జూలై 10, ప్రభాతవార్త



మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రోడ్డు ప్రమాధ బాదితుడు ధరావత్ రామ్‌ను ఎంపి రవిచంద్ర ఆదుకున్న సంఘటన చోటుచేసుకుంది.ఈ సందర్భంగా ఎంపి రవిచంద్ర విలేకరులతో మాట్లాడుతూ....నాలుగు సంవత్సరాల క్రితం బైక్ ప్రయాణంలో తనవెన్నుపూస పూర్తిగా దెబ్బతినటంతో మంచానికే పరిమితమై దీనస్థితిలో ఉన్న రామ్‌ను చూసి మనస్సు చలించిన ఎంపి రవిచంద్ర వెంటనే స్పందించి చండిఘడ్‌లోని ఓ ప్రవేట్ అస్పత్రిలో మెరుగైన శికిత్స చేయించగా ప్రస్తుతం ఆయన పనులను ఆయనే చేసుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.దీనికి తోడు ఈ నెల చివరవారంలో చండీఘడ్ వెళ్ళి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి ఎంపి రవిచంద్ర తమవంతు సహాకారం ఉంటుందని తెలుపడంతో ఎంపి రవిచంద్రకు తన కుటుంబ సభ్యులు రుణపడి ఉన్నామని ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## మడిపెల్లి కాంగ్రెస్ గ్రామకమిటీ ఎన్నిక

తొర్రూరు రూరల్, జూలై9, ప్రభాతవార్త



మండలంలోని మడిపెల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమక్షంలో పార్టీ గ్రామకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ గ్రామ అధ్యక్షులుగా వెన్నం సోమిరెడ్డి, ఉపాధ్యక్షులుగా జక్కా రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వల్లాల వెంకటేశ్వర్లుయాదవ్, కార్యనిర్వహణ అధ్యక్షునిగా కొండం ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శులుగా బానోత్ దేవేందర్‌నాయక్, దాసరి శ్రీను, కోశాధికారిగా చల్ల యాదిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా చల్ల మీనారెడ్డి, కమ్మగాని వెంకన్నగౌడ్, చల్ల రవీందర్‌రెడ్డి, వెన్నం అశోక్‌రెడ్డి, కేతిరెడ్డి రాంరెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామపార్టీ అధ్యక్షుడు వెన్నం సోమిరెడ్డి మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్‌పార్టీ హయాంలోనే పేదలకు న్యాయం జరిగిందని, పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఝాన్సీరెడ్డి గెలుపుకోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా కృషిచేయాలని కోరారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

## బాలవెలుగుకు బియ్యం వితరణ

మణుగూరు, ప్రభాతవార్త, జులై 09 :

మణుగూరు మండలం సంతోష్‌నగర్‌లోని బాలవెలుగు పాఠశాలకు వేద శ్రీనివాసరావు కళ్యాణిలత దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం 3 క్వింటాళ్ల బియ్యం, ట్యూబ్ లైట్లు అందజేశారు. టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు ఎండీ నాసర్‌పాషా, ఎస్.కుమారస్వామి, ఎండీ అమీనుద్దీన్, ఎ.మంగిలాల్, వినయ్, షణ్ముఖ ఉపేంద్ర, పాఠశాల నిర్వహకులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 09 :



మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సంతోష్‌నగర్‌లోని బాలవెలుగు పాఠశాల విద్యార్థులకు లయన్ కముజు చంద్రమోహన్ పుట్టిన రోజు సందర్భంగా నోట్ పుస్తకాలు అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ ముత్యం రమేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, పిల్లారిశెట్టి హరిబాబు, మీరా హుస్సేన్, అడబాల నాగేశ్వరరావు, గంటా రాధ, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, గాజుల రమేష్‌కుమార్, వి.కృష్ణమోహన్, ప్రకాష్, భూక్య ప్రసాద్, వెంకట్, ఆదిత్య, వి.నాగేశ్వరరావు, గాజుల శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, రమేష్, బాలవెలుగు నిర్వహకులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఓసీ ఏఐటీయూసీ ఫిట్ కమిటీ ఎన్నిక

మణుగూరు, ప్రభాతవార్త, జులై 09 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరు ఓసీ నందు ఏఐటీయూసీ నూతన ఫిట్ కమిటీని శనివారం రాత్రి పీవీ కాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయం నందు జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, వైస్ ప్రసిడెంట్ బి.వీరాస్వామి, ట్రెజరర్ రాంనర్సయ్య, ఆవుల నాగరాజు, ఎస్‌కే సుభానీ తదితరులు పాల్గొన్నారు.

## టీ-9 టికెట్ సమయాల్లో మార్పులు

**-మణుగూరు డిపో మేనేజర్ టి.స్వామి**

మణుగూరు, ప్రభాతవార్త, జులై 09 :

మహిళలు, వృద్దులతోపాటు గ్రామీణ పట్టణ ప్రయాణికుల ఆర్థిక భారం తగ్గించేందుకు అందుబాటులోకి తెచ్చిన టీ-9 టికెట్ సమయాల్లో మార్పులు చేసినట్లు మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. పల్లెవెలుగు బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు సీనియర్ సిటీజన్ కోసం తొలి సారిగా అందుబాటులోకి తెచ్చిన ఈ టికెట్ ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు వర్తిస్తుందన్నారు. గతంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చెల్లుబాటు అయ్యేదని ప్రయానికుల నుండి వచ్చిన అభ్యర్థనల మేరకు సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు పెంచుతూ సంస్థ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. టీ-9 టికెట్‌తో ఎక్స్‌ప్రెస్ సర్వీస్సుల్లోనూ ప్రయాణం చేసే వెసులుబాటు టీఎస్ ఆర్టీసీ కల్పించిందన్నారు. రూ.100 చెల్లించి ఈ టికెట్ కొనుగోలు చేసిన ప్రయాణికులు తిరుగు ప్రయాణంలో రూ.20 కాంబీ టికెట్‌తో ఎక్స్‌ప్రెస్‌లోనూ ప్రయాణం చేయవచ్చన్నారు. తిరుగు ప్రయాణంలో మాత్రమే ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రూ.20 కాంబీ టికెట్ వర్తిస్తుందని ఆయన తెలిపారు.

# తొర్రూరు వార్త

## కుటుంబానికి తీరనిలోటు

నెల్లికుదురు, జూలై 10,ప్రభాతవార్త

కుటుంబానికి అన్ని విదాలుగా చేదోడు వాదొడుగా ఉంటే నా తమ్ముడు భూతరాజు యాకన్న ప్రమాధవశాత్తు బావిలో పడి మృతిచెందడంతో మాకుటుంబానికి తీరనిలోటని సహోదరుడు భూతరాజు శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిత్యం కుటుంబానికి ఉండబడిన బర్లను కాచుకుంటూ కుటుంబానికి అండగా ఉండేవాడని, ఆయన ఆకాల ప్రమాధవశాత్తు మృతితో కుటుంబంలో మరిచిపోలేని ఘటనగా తెలిపారు.

## ఘనంగా ఎబివిపి ఆవిర్భావ దినోత్సవం

తొర్రూరు ,జులై 09, ప్రభాతవార్త

తొర్రూర్ డివిజన్ కేంద్రము లోని,అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) 75వ ఆవిర్భావ వేడుకలు ఆదివారం తొర్రూరులో ఘనంగా నిర్వహించారు.స్థానిక బిసి హాస్టల్లో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగదారి సిద్దు ముఖ్య అతిథిగా హాజరై ఏబీవీపీ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద విద్యార్థి సంఘం గా ఎబివిపి ప్రఖ్యాతి గాంచింది అని తెలిపారు.కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు విద్యార్థుల సమస్యలపై కాకుండ విద్యార్థులలో జాతీయత,సామాజిక స్పృహ కలిగించే అనేక కార్యక్రమాలను ఎబివిపి చేపట్టి విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించే విధంగా కృషి చేస్తోందని తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాటం చేసి రాష్ట్ర అసెంబ్లీ ని ముట్టడించి తెలంగాణ విద్యార్థుల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పడం జరిగింది అని తెలిపారు.నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తున్న ఎబివిపి లో ప్రతీ విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు శ్రీకాంత్, శివ, సాయి, మహేష్, ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం

నర్సింహులపేట, జూలై 10, ప్రభాతవార్త



రాబోవు ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రేస్ జెండా ఎగురవేయడం ఖాయమని కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు. ఆదివారం మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్,ఎస్టీ,ఎస్సీ,మైనార్టీ సెల్‌ల అధ్యక్షులు దసురు నాయక్, వెంకన్న గౌడ్, ఏకె ఖాన్, పెద్దనాగారం స్టేజీ సర్పంచ్ సోమిరెడ్డి, కాంగ్రేస్ పార్టీ నాయకులు చిర్ర సతీష్‌గౌడ్, శ్రీకాంత్,ఐలయ్య, రామకృష్ణ, మధూకర్‌రెడ్డి,నరేష్, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు ఆపదవస్తే అండగా ఉంటా

నర్సింహులపేట, జూలై 10, ప్రభాతవార్త



కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలకు ఆపదవస్తే తాము ఉండి,కంటికి రెప్పలా కాపాడు కుంటామనిపార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు.ఆదివారం పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ రామచంద్రునాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలతో కలిసి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేసి,డోర్నకల్ నియోజకవర్గ పరిస్థితులపై వివరించారు. పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రాజశేఖర్,కాంగ్రేస్ పార్టీ నాయకులు దసురు నాయక్, చిర్ర సతీష్‌గౌడ్, మల్లయ్య,ఖాన్, వెంకన్న, రామకృష్ణ శ్రీకాంత్, మదు, పెద్దనాగారం స్టేజీ సర్పంచ్ సోమిరెడ్డి,ఉప సర్పంచ్ రాజేందర్ నాయక్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీతక్క జన్మదిన వేడుక

**గూడూరు, జూలై 9, ప్రభాతవార్త**

జాతీయ మహిళా కాం గ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క జన్మదిన వేడుకను కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం గూడూరులో నిర్వహిం చారు. ఈమేరకు స్థానిక గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. పరస ్పరం కేక్ పంచుకొని సీతక్కకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు నూనావత్





రమేష్‌నాయక్, కత్తి స్వామి, శ్రీపాల్‌రెడ్డి, యాకుబ్‌పాషా, చంటి స్వామి, కన్నెబోయిన వెంకన్న, కోరె కుమారస్వామి, కుండె కిషన్, ఎలమందల శ్రీను, సూర శ్రీను, సతీష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

**కేసముద్రంలో..**

ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకుడు సముద్రాల మహేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సీతక్క జన్మదిన వేడుకను ఆదివారం కేసముద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేసారు. కార్యక్రమంలో మండల నాయకులు కనుకుల రాంబాబు, కొనకంటి మహేందర్‌రెడ్డి, మసాడి శ్రీనివాస్, బోడ రవి, సామ సుధ్శాకర్‌రెడ్డి, పట్ల చందు, తరున్‌నాయక్, అఖిల్, కళ్యాణ్, సందీప్, సైమన్, నసిర్ పాల్గొన్నారు.

## సీతక్క పుట్టిన రోజు సందర్భంగా

# రక్తదాతల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

ఏటూరునాగారం సామాజిక హాస్పిటల్‌లో గర్భిణీ, డయాలసిస్ పేషంట్‌ల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ములుగు ఎమ్మెల్యే సీతక్క పుట్టినరోజు సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాతలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానము చేయడం జరిగింది. రక్తదాతలకు కాంగ్రెస్ యూత్ వాళ్ళు సర్టిఫికెట్‌లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్ మాట్లాడుతూ.. స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేసిన రక్తదాతలకు కాంగ్రెస్ యూత్ నాయకులను ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెరుగు హరీష్, ఎర్రమనేని సతీష్, బండపల్లి సంతోష్, వద్ది నరేష్, కొయ్యల సతీష్, తడక సుమన్, ఖయ్యుమ్ ఖాన్, సర్వ అక్షిత్, బండారి లక్కీ, గద్దల నవీన్, ఎండి.సులేమాన్, వసంత శ్రీను, సర్వ అక్షిత్, బండారి లక్కీ, గద్దల నవీన్, ఎండి.సులేమాన్, వసంత శ్రీను, నూతి గణేష్, రెహమాన్, రవిచందర్ నూతి లక్ష్మణ్, గద్దల రాజేష్, భార్గవ్, మల్లికార్జున్, జగన్, మునీర్, విజయ్, సాంబశివ, కాంగ్రెస్ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, చిట్టిమొట్ల రఘు, గుండ్ల దేవేందర్, రవి యాదవ్, ఎండి.రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేతకాని మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో నేతకాని మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ ఆవరణంలో ఉదయం 12 గంటలకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి కుల సంఘం జాతీయ అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జాతీయ చైర్మన్ గోమాస శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు ఏస్కూరి రాజమల్లు, భీమ్ సైనిక దళ్ రాష్ట్ర అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారు. ఈ సమావేశం జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. కావున రాష్ట్రంలోని అన్ని జిల్లాల నేతకాని మహర్ కులహక్కుల పరిరక్షణ సంఘం ముఖ్య



నాయకులు హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునారికాని బక్కయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు దిగొండ కాంతారావు, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు దుర్గం లక్ష్మీకాంత్, జిల్లా యూత్ అధ్యక్షులు దిగొండ నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు పూసల నరసింహారావు, జిల్లా అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## సీనియర్ వ్యాపారి మృతి పట్ల సంతాపం



**కేసముద్రం, జూలై 9, ప్రభాతవార్త**

కేసముద్రం మండల కేంద్రానికి చెందిన సీనియర్ వ్యాపారి లెంకలపల్లి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా ఆయన మృతదేహాన్ని మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్ సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ ్యలను పరామర్శించి ఓదార్చారు. బలరాంనాయక్ వెంట కాంగ్రెస్‌పార్టీ ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కురెల్లి సతీష్, నెల్లికుదురు మాజీ జెడ్పీటీసి హెచ్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ బానోతు వెంకన్న, తరాల సుధాకర్, అల్లం గణేష్, షేక్ ముజ్జు, రఫీఖాన్, చందునాయక్, రషీద్‌ఖాన్, రాంబాబు, నూరొద్దీన్, బాదావత్ సుమన్, శశిధర్, అజిత్‌రెడ్డి, మహేష్, హరికృష్ణ, తరుణ్, అఖిల్ పాల్గొన్నారు.

## 11న కొత్తగూడలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

**గూడూరు, జూలై 9, ప్రభాతవార్త**

కొత్తగూడ మండల కేంద్రంలో ఈనెల 11న సిజిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో విదు ్యత్ వినియోగదారుల సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు గూడూరు విద్యుత్ ఎఇ ప్రణీత్ తెలిపారు. కొత్తగూడలోని రైతు వేదిక భవనంలో ఆరోజు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఎన్‌పిడిసిఎల్ సిజిఆర్ఎఫ్-1 చైర్‌పర్సన్ ఎన్‌వి వేణుగోపాలచారి ప్రకటించినట్లు ఎఇ తెలిపారు. గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న ఈ వినియోగదారుల సదస్సులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మార్పు, ఓల్టేజి హెచ్చుతగ్గులు, డి స్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చుట, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్దీకరణ, సర్వీసుల పేరు మార్పు, వాడకానికి కన్న హెచ ్చ మొత్తంలో వచ్చిన కరెంటు బిల్లులు, క్యాటగిరి మార్పు, సర్వీస్‌లు రద్దు వంటి అంశాలకు సంబంధించి వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని మూడు మండలాల వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యుత్ షాక్ ఆవు మృతి

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**



మండలంలోని శివాపూర్ గ్రామపంచాయతీలో నూతనంగా ట్రాన్స్‌ఫర్మర్ నిర్మించారు. దానికి చుట్టూ రక్షణగా ఏది లేకపోవడం వలన అటుగా వెళ్లిన ఆవు కరెంటు షాక్ గురై చనిపోవడడం జరిగింది. ఆవు యొక్క యజమాని నక్కల రాజు మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ వారి నిర్లక్ష్యం వల్లే ఆవు చనిపోయిందని తెలియజేయడం జరిగింది.

## ఈ మైనార్టీ పాఠశాల మాకోద్దు

**డోర్నకల్, జూలై9, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో సరైన వసతులు లేవంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆదివారం ఆందోళనకు దిగారు. హాస్టల్లో సరైన వసతులు లేక పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 500మంది విద్యార్థినీలు ఉన్న పాఠశాలలో 5,10మరుగుదొడ్లు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. తమ పిల్లలను చూడడానికి వస్తే వారు తమను మంచినీళ్ల బాటిల్ కొనుక్కరమ్మనడం తమ హృదయాలను కలిచివేసిందని వాపోయారు. గత ఏడాది కురవిలో ఉన్నప్పుడు చక్కటి వసతులు ఉండేవని డోర్నకల్‌కు తరలించి తమ పిల్లల జీవితాలతో అధికారులు ఆడుకుంటున్నారని అన్నారు. పాఠశాలను డోర్నకల్‌కు తరలించడంలో పట్టుబట్టిన నాయకుల పిల్లలు ప్రైవేట్ పాఠశాలలో చదువుకుంటున్నారని తమ పిల్లలు మాత్రం చాలీచాలని సౌకర్యాల నడుమ విష పురుగుల మధ్య చదువుకోవాలా అని ప్రశ్నించారు. వెంటనే పాఠశాలను కురవికి తరలించాలని విద్యార్థినిలు నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. దీంతో మైనార్టీ నాయకుడు అఖిల్‌లుల్లా మొబైల్ ఫోన్ లాక్కొని దాడికి పాల్పడ్డాని వారు ఆరోపించారు. పోలీసులు రంగప్రవేశం చేసి విద్యార్థినిల తల్లిదండ్రులకు నచ్చచెప్పడంతో ఆందోళన సద్దుమణిగింది.

**మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పజారెడ్డి వివరణ:**

గత సంవత్సరం వరకు పాఠశాలలో విద్యార్థినీలు చక్కటి విద్యాను అభ్యసించారన్నారు. ఈ యేడాది పాఠశాలను ఎమ్మెల్యేరెడ్యానాయక్, స్థానిక మైనార్టీ నాయకులు పట్టుబట్టి డోర్నకల్ మండలకేంద్రానికి తరలించారన్నారు. ఇక్కడ తీవ్రంగా త్రాగునీటి సమస్య ఉందని, పిల్లల తల్లిదండ్రులు మొదటి రోజు నుండి ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తాత్కాలికంగా మున్సిపాలిటి నీటిని ఉపయోగిస్తున్నామన్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.



## పాఠశాలల్లో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించాలి

### పఠనోత్సవంను విజయవంతం చేయాలి.. జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము

**జనగామటౌన్, జూలై 9 ప్రభాతవార్త :**

విద్యార్థుల్లో పఠన నైపుణ్యాలు అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన పఠనోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈనెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత కేజీబీవీ, యుఆర్ఎస్, టీఎస్ఎంఎస్, టీఆర్ఐఎస్ పాఠశాలల్లో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ రోజు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాలని, పఠనోత్సవం, గ్రంథాలయ వారోత్సవాలను సూచిస్తూ ఫ్లెక్సీ లేదా చార్ట్‌ను పాఠశాలలో అందరికి కనపడే విధంగా ఉంచాలని, నోటీస్ బోర్డుపై రోజువారి కార్యక్రమాలు విద్యార్థులకు తెలిసేవిధంగా రాయాలని ప్రధానోపాధ్యాయులను కోరారు.

**-నిర్వహించాల్సిన కార్యక్రమాల వివరాలు..:**

ఈనెల 10వ తేదీన ఉదయం గ్రంథాలయ పుస్తకాలను పాఠశాల లైబ్రరీ గదిలో ప్రదర్శించి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. స్థానిక విద్యావంతులైన వ్యక్తును ఆహ్వానించి పుసనతకపఠన ప్రాముఖ్యతపై విద్యార్థులకు తెలియచేయాలని, మధ్యాహ్నం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా మోటివేషన్ అండ్ కెరీర్‌గైడెన్స్ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. విద్య, క్రమశిక్షణ, మొబైల్‌ఫోన్ సక్రమ వినియోగం, పాఠశాల హాజరు, జ్ఞాపకశక్తి, మానసిక బలం పెంపుదల, విద్యార్థులు ఎలాంటి లక్ష్యాలను ఏర్పర్చుకోవాలి, అవి ఎలా సాకారం చేసుకోవాలి, ఎస్ఎస్‌లో మంచి మార్కులు సాధించాలంటే ఇప్పటినుండే ఎలా సన్నద్ధం కావాలి, పదవ తరగతి పూర్తయిన తరువాత ఉండే విద్యా, ఉద్యోగ అవకాశాలు మొదలగు అంశాలపై వ్యక్తిత్వ వికాస నిపుణులతో లేదా ఇతర శాఖల జిల్లా, మండలస్థాయి అధికారులతో విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు.

11వ తేదీన గ్రామంలో ఇంటింటికి విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి తల్లిదండ్రులకు గ్రంథాలయాలు, పుస్తకపఠనం యొక్క ఆవశ్యకతను తెలియచేయాలని, పుట్టినరోజు లాంటి వివిధ సందర్భాలలో పిల్లలకు బహుమతిగా పుస్తకాలను అందచేయడంపట్ల వారికి అవగాహన కల్పించాలన్నారు.

12,13వ తేదీలలో పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను సేకరించే కార్యక్రమం చేపట్టాలని, గ్రామ ప్రజాప్రతినిధులు, పెద్దలు, దాతలు, పాఠశాల ఉపాధ్యాయుల నుంచి విద్యార్థులకు ఉపయోగపడే నూతన పుస్తకాలను, వారు వారి పిల్లలు ఉపయోగించిన పుస్తకాలను సేకరించాలన్నారు.

14వ తేదీన వివిధ పత్రికలలో వచ్చేవార్తలు, కథలు, వ్యాసాలు, కవితలు, జోక్స్, కార్టూన్స్, పజిల్స్ లాంటి పేపర్ కటింగ్స్‌ను విద్యార్థుల చేత సేకరింప చేయాలి. వాటిని రీడింగ్ కార్డ్స్‌గా రూపొందించాలి. ఈవిధంగా విద్యార్థులచే స్వయం అభ్యసన పఠన సామాగ్రిని తయారు చేయించి పాఠశాల గ్రంథాలయంలో పొందుపర్చాలన్నారు.



15వ తేదీన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంను నిర్వహించాలని, వారికి పాఠశాల గ్రంథాలయ పుస్తకాలను చూపించి పుస్తక పఠన ప్రాముఖ్యతను వివరించాలన్నారు. విద్యార్థులచే పుస్తకపఠనం, కథలు చదివించడం, పుస్తక సమీక్ష, అభినయంతో పిల్లలు సొంతగా కథలు చెప్పడం, రివర్స్‌రీడింగ్ తప్పులు లేకుండా స్పీడ్‌రీడింగ్ చేయించాలని, గ్రంథాలయ పుస్తకాలు, ప్రాముఖ్యత అనే అంశంపై ఉపన్యాసం, వ్యాసరచన పోటీలను నిర్వహించాలి. విజేతలకు ఆహుతులచే బహుమతులు అందచేయాలని, ప్రధానోపాధ్యాయులు డాక్యుమెంటేషన్ రిపోర్ట్‌ను సమర్పించడంతోపాటు నిర్దేశించిన కార్యక్రమాలన్నింటిని విజయవంతం చేయాలని డీఈవో రాము కోరారు.

## సంక్షేమ గురుకులంలో సమస్యల తిష్ట

### విద్యార్థుల ఇబ్బందులు... పట్టించుకోని అధికారులు




**చెన్నారావుపేట, జులై 9, ప్రభాతవార్త**

సంక్షేమ వసతి గృహంలో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు అన్నారు. దుగ్గొండి మండలానికి చెందిన సాంఘీక సంక్షేమ, బాలికల గురుకులాన్ని ఈ విద్యా సంవత్సరంలో చెన్నారావుపేటలోని ఓ ప్రైవేటు భవనంలో ఏర్పాటు చేశారు. శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు గురుకులానికి రాగా నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను వారి తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లారు. అడుగడుగునా అటంకాలే ఉన్నాయని వారు పేర్కొన్నారు. దీనిపై తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదును అందించనున్నారు. ఈ మేరకు ఏఐఎఫ్‌డిఎస్ బాధ్యులు ఆదివారం సంక్షేమ గురుకులాన్ని సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు భవనం కడు దుర్భరంగా ఉందన్నారు. కనీస వసతులు అందుబాటులో లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యుత్ సౌకర్యం సక్రమంగా లేదని వెళ్లేందుకు రోడ్డు సైతం అస్థవ్యస్థంగా ఉందన్నారు. చెత్తాచెదారం పేరుకుపోయి పక్షులకు జంతువులకు నిలయంగా మారిందన్నారు. ఫ్యాన్లు పూర్తి స్థాయిలో లేవన్నారు. నీటిసరఫరా సరిపోవడం లేదని చుట్టు ప్రహారి కూడా లేదన్నారు. పగలే ఇలా ఉంటే రాత్రి పూట విద్యార్థులు భయం భయంగా ఉంటున్నారన్నారు. దీనిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ధర్నా, రాస్తారోకో చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, వంశీ, శ్యామ్, వంశీ, బిందు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ నాయకత్వంలో విశ్వవ్యాప్తం అయిన తెలంగాణ ఖ్యాతి

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు




**ప్రభాతవార్త- హన్మకొండ:**

సీఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఖ్యాతి విశ్వవ్యాప్తం అయిందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. అమెరికాలో పెన్సిల్వేనియా రాష్ట్రం, ఫిలడెల్ఫియాలో నిర్వహిస్తున్న తానా మహాసభలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఇతర ప్రజాప్రతినిధులతో సినీ నటులతో అహుతులతో తానా ప్రతినిధులు ఎన్ఆర్ఐ మిత్రులు వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఆదివారం మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి తెలుగు ప్రజలు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, తెలంగాణ అభివృద్ధిలో ఎన్ఆర్ఐల పాత్ర, తెలుగు ప్రజలను కలుపుతున్న తానా సభలు వంటి అనేక అంశాల మీద తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అలాగే మంత్రిని తానా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. మరోవైపు తానా మహాసభలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. తెలుగు ప్రభుత్వాల ప్రతినిధులు, మంత్రులు, తెలుగు వారైన ప్రముఖులు, సీని ప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన ముఖ్యులు అనేక మంది హాజరయ్యారు.

## అవినీతిలో కుబేరుడు కడియం శ్రీహరి..!

### ఆయన ఆస్తుల చిట్టా నాదగ్గర ఉంది..!!

### ఐదేళ్ల కాలంలో అధికారికంగా ఏ ఒక్క ప్రోగ్రాంలో పాల్గొన్నాడు..?

### మరోసారి కడియంపై బగ్గుమన్న ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

**జఫర్‌గడ్, జూలై 9 ప్రభాతవార్త :**

అవినీతిలో అపర కుబేరుడు కడియం శ్రీహరి అని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సంచలన ఆరోపణలు చేశారు. ఆదివారం జఫర్‌గడ్



మండలంలోని హిమ్మత్‌నగర్ తిమ్మాపూర్ గ్రామంలోని అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతీ భవనాలకు సీడీఎఫ్ నిధుల కింద రూ.5లక్షలతో నిధులు మంజూరు చేశారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి అధికారం చేపట్టి మంత్రిగా చేసినా కడియం శ్రీహరి అక్రమ ఆస్తులు సంపాదించుకుని అపర కుబేరుడిగా మారాడని అన్నారు. అంచెలంచెలుగా ఆయన ఆస్తులను సంపాదించుకుని బెంగళూరు మలేషియా హైదరాబాద్‌లో ఆస్తులను కూడా పెట్టుకున్నాడని ఆరోపించారు. ఆయన ఆస్తులనుకూడా పెట్టుకుంటే నేను ఎమ్మెల్యే గెలుపు పొందిన తర్వాత నా ఆస్తులను అమ్ముకున్నానని అన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని కానీ కడియం శ్రీహరి తన సొంత ఆస్తులతో అభివృద్ధి చేశాడా అని ప్రశ్నించారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేపట్టిన ఏ కార్యక్రమంలోనైనా కడియం శ్రీహరి గానీ ఆయన అనుచరులు గానీ పాల్గొన్నారు అని అన్నారు. కడియం శ్రీహరి చదువుకునే అప్పటి నుంచి నేటి వరకు ఎస్సీ కులం అంటూ మోసం చేస్తున్నాడని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన కడియం ఏ ఒక్కరోజైనా నియోజకవర్గంలో తిరిగాడా అని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏ ఒక్క దళితుడిని అయినా పార్టీ అధ్యక్షుడిగా నియమించినవా అని ప్రశ్నించారు. అహంతో దళిత దొరగా పిలువబడే కడియం శ్రీహరికి ప్రజలు తగిన బుద్ధిచెపుతారని ఎవరు నమ్మవద్దని ప్రజలకు తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిని ప్రోత్సహిస్తూ మళ్లీ టికెట్ కావాలని తిరగడం అవివేకం అన్నారు. నియోజకవర్గం అడ్డా నాదే.. గెలుపు నాదే.. అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, సర్పంచ్‌లు పొన్నాల జ్యోత నాగరాజు, తాటికాయల అశోక్, పార్టీ మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు మహేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు నరేష్, పెంతల స్వామి, మార్కెట్ డైరెక్టర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.